302402

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

మనోరంజితమైన సువాసనలను వెదజల్లు
బైకో ప్రొడక్ట్సు వారి
పరిమళ రోజ్ అగరుబత్తి
మరియు యితర రకముల బత్తులను వాడి ఆనందించండి.
ప్రతి ఒక్క పరిమళ బత్తీ టిన్నుతో క్యాలండరు ఉచితము
Mattupalli Samba Murthy
Arundelpet, Guntur-2

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 348

కె.వి.రావుగారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 26-3-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

64-65లో కొన్ని కంపెనీ షేర్లపై ఐదేళ్లపాటు సంపదపన్ను మినహాయింపు

ఆదాయం పన్ను రాయితీలలో కొన్ని సర్దుబాట్లు: టి.టి.కె. ప్రకటన

లోక్‌సభలో బడ్జెట్ పై చర్చకు కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 25 :

ఎగుమతి సుంకం మినహాయింపులను, వివిధ స్థాయిలలో ఆదాయం పన్నులోను స్వల్ప రాయితీలను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్‌పై నాలుగు రోజులుగా సాగిన సభ చర్చకు సమాధానం చెబుతూ కేంద్ర ఆర్థిక మంత్రి ఈ రాయితీలను ప్రకటించారు.

1964—65 సంవత్సర కాలంలో కొన్ని వాటా ధనం చెల్లించిన ఈక్విటీ షేర్లకు కూడా సుంకంలో రాయితీ లభిస్తుంది. అట్టి ఈక్విటీ షేర్లను ఐదు సంవత్సరాల పాటు సంపద పన్ను నుండి మినహాయిస్తారు. ఆ షేర్లు ఏదైనా పారిశ్రామిక కంపెనీ ప్రారంభ పెట్టుబడి జారీ అయిన షేర్లై ఉండాలి.

ఎగుమతి సుంకం విషయంలో లోగడ ప్రకటించిన సదుపాయాలు, 1965 ఫిబ్రవరి 28వ తేదీ అనంతరం జరిగిన ఎగుమతులవన్నిటికీ వర్తించేలాకు సర్టిఫికేట్ల వివరాలు ఎప్పుడు ప్రకటించినప్పటికి వర్తిస్తాయని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

ఆదాయం పన్ను విషయంలో కొన్ని స్థాయిలలోని వర్గాలకు కల్పించిన సదుపాయం, ప్రెసిడెంట్‌పండు, బీమా ప్రీమియం మొదలైన వాటిని మినహాయించాలనే కొత్త నిబంధనల ఫలితంగా తగ్గి పోగలదని తనకు తెలియ జేశారని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన నిబంధనల ఫలితంగా లోగడ కల్పించిన రాయితీలలో తగ్గుదలను వీలైనంత వరకు నివారించే విషయం పరిశీలించ గలనని ఆయన వాగ్దానం చేశారు.

మొత్తం ఆదాయాన్ని లెక్కించడం పొదుపు చేసిన మొత్తంగా పరిగణింప దగిన దానిలో మొదటి ఐదువేల రూపాయలపై ఇప్పటి 50 శాతానికి మారుగా 60 శాతం మినహాయింపునకు ప్రభుత్వం అంగీకరించ వచ్చునని ఆయన అన్నారు. ప్రస్తుతం అవక తవకగా ఉన్నదని శ్రీ మసాని ప్రభృతులు పేర్కొన్న లోపం, ఈ ఏర్పాటువల్ల తొలగి పోగలదని ఆయన అన్నారు.

కంపెనీలు అదనంగా చెల్లించవలసిన కార్పొరేషన్ పన్ను విషయంలో జారీ చేసే పన్ను మీద సర్టిఫికెట్ల సౌకర్యం 1957 పరిశ్రమల అభివృద్ధి చట్టం అనుబంధంలో పేర్కొన్న వస్తువుల ఉత్పత్తి దారులందరికీ వర్తిస్తుందని ఆయన అన్నారు.

కేంద్ర ఎక్సైజు సుంకం, కార్పొరేషన్ సుంకం, ఎగుమతి సుంకం మొత్తాన్ని ఆదాయంపై పన్ను విధించే సందర్భంగా కట్టి లెక్కలలో మినహాయింపు చేయడం జరుగుతుంది.

అదనపు ఉత్పత్తి దృష్ట్యా జారీచేసిన పన్ను ముదరా సర్టిఫికెట్లను, విస్తరణ, బాకీల చెల్లింపుకు కూడా ఉపయోగించుకోవచ్చు. తదనుగుణంగా ఆర్థిక బిల్లులో మార్పు చేస్తారు.

వచ్చే జూన్ మాసారంభం నుండి దేశంలోని తపాలా కార్యాలన్నిటిలో లభించే జాతీయ పొదుపు సర్టిఫికెట్లు (ప్రచారంగా జారీ చేస్తున్నారు) దీనిని గురించిన వివాదాలను ఆయన పేర్కొన్నారు. 1965 ఏప్రిల్ 1వ తేదీన లేక ఆపిమ్మట జరీదు చేసిన జాతీయ రక్షణ పత్రాలను ఈ కొత్త పత్రాలుగా మార్చుకోవలసి ఉన్నది.

ఈ పత్రాల గడువు 10 సంవత్సరాలు.

(మిగతా 3 వ పేజీలో)

గాంధీజీ హత్య సమాచారంపై దర్యాప్తు

కేంద్ర ప్రభుత్వంచే సంఘం నియామకం

న్యూఢిల్లీ, మార్చి 25—మహాత్మాగాంధీని హత్య చేయడానికి నాథూరామ్ వినాయక్ గాడ్సే కుట్ర పన్నిన సమాచారం ఏ వ్యక్తికైనా, ముఖ్యంగా డాక్టర్ గజానన్ విశ్వనాథ్ కట్కార్‌కుగాని ముందుగా తెలుసునేమోననే విషయమై దర్యాప్తు జరిపేందుకు భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది.

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ గోపాల్ స్వరూప్ పథక్, పార్లమెంటు సభ్యుడు ఒకరు ఈ దర్యాప్తు సంఘంలో వుంటారు.

ఈ కుట్ర సమాచారం ముందుగా తెలిసిన వ్యక్తి ఎవరైనా, ఆ సంగతి బొంబాయి ప్రభుత్వం అధికారులకుగాని, కేంద్ర ప్రభుత్వానికిగాని తెలియజేశారా అనే విషయం కూడా ఈ సంఘం దర్యాప్తు చేస్తుంది. ముఖ్యంగా ఈ సమాచారాన్ని డాక్టర్ కేట్కర్ స్వర్గీయ కేట్‌కర్ ద్వారా అప్పటి బొంబాయి ప్రధాన మంత్రి స్వర్గీయ బాల్ గంగాధర్ ఖేర్‌కు తెలియజేశారా అని విషయాన్ని కూడా ఈ సంఘం దర్యాప్తు జరుపుతుంది. స్వర్గీయ బి. జి. ఖేర్; భారత్ ప్రభుత్వం ఈసమాచారం ఆధారంగా ఏ చర్య గైకొన్నదీ పరిశీలిస్తారు.

జూన్ 15 వ తేదీ నాటికి తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా ఈ సంఘాన్ని కోరారు.

చైనా ప్రేరేపణతో గెరిల్లా యుద్ధం

భారత అతివాద కమ్యూనిస్టుల కుట్రపై రాజ్యసభలో శ్రీనందా ప్రకటన

నిర్బంధంలో వున్న వారిపై న్యాయ విచారణకు వీలులేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 25 :

తెలంగాణా పద్ధతి పోరాటానికి అనువైన పరిస్థితి ఏర్పడినట్లు చైనా కమ్యూనిస్టుపార్టీ ఇటీవల భారత దేశంలోని అతివాద కమ్యూనిస్టులకు సూచించిందని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

చైనా కమ్యూనిస్టుల సూచనలతో కూడిన ఒక పత్రాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ అతివాద వర్గం రాష్ట్ర శాఖలకు దొంగతనంగా పంపిణీ చేశారని ఆయన తెలిపారు.

భారత కమ్యూనిస్టులలోని పెకింగ్ అనుకూల వర్గం కార్య కలాపాలపై శ్రీ నందా రాజ్యసభలో 80 నిమిషాల సేపు ప్రసంగించారు.

నిర్బంధంలో ఉంచిన కమ్యూనిస్టులను అవసరమైతే ప్రత్యేక న్యాయ స్థానంలో విచారించాలన్న స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎ. డి. మణి సూచనను శ్రీ నందా తిరస్కరించారు. భారత రక్షణ నిబంధనలను అమలు పరచిన సందర్భంలో న్యాయ రీతా మామూలుగా అనుసరించే విధానాలు వర్తించబోవని ఆయన చెప్పారు.

చర్చలో పాల్గొన్న పెక్కు మంది సభ్యులు అతివాద కమ్యూనిస్టులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను గట్టిగా సమర్థించారు.

ప్రభుత్వం తన చర్యను ఆలస్యంగా తీసుకొన్నదని, జనసంఘ సభ్యుడు శ్రీ వాజపాయ్ అన్నారు. అతివాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని ఆయన, మరి కొంత మంది సభ్యులు కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా నందా ప్రకటనను నిశితంగా విమర్శిస్తూ అతివాద కమ్యూనిస్టులపై అరికట్టేలమైన సాక్ష్యమని అన్నారు. పెక్కు మంది కాంగ్రెస్ సభ్యులకు శ్రీ గుప్తాకు తీవ్ర వాగ్వివాదం జరిగిన తర్వాత శ్రీ నందా ప్రకటన ప్రతిని శ్రీ గుప్తా చించివేశారు.

దేశీయాంగ మంత్రి ప్రసంగానికి ముందు తాను ప్రసంగించడానికి అనుమతించనందుకు నిరసనగా ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ గౌరీ మురహరి సభ నుంచి నిష్క్రమించారు.

శ్రీ నందా తన ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని కేరళ ఎన్నికల ఫలితాలకు కేటాయించారు. ఇదివరలో కమ్యూనిస్టులకు ఓటువేసిన 16 లక్షలమంది ఓటర్లు ఈ సారి కమ్యూనిస్టులకు తమ మద్దతును ఉపసంహరించుకొన్నారని ఆయన అన్నారు.

దేశీయాంగశాఖ మంత్రి తన దగ్గర ఉన్న సాక్ష్యాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచగలరా అని శ్రీ భూపేష్‌గుప్తా అడిగారు.

ఏ ప్రత్యేక రంగానికయినా సేనలను తరలించడానికి రక్షణ మంత్రి తీసుకొన్న చర్య సబబేనా అన్న విషయంపై ప్రధాని న్యాయమూర్తి అభిప్రాయాన్ని తెలుసుకొనాలని, శ్రీ గుప్తా లేపు అడగవచ్చునని శ్రీ నందా వ్యాఖ్యానించారు.

చైనీయుల దుస్తంత్రాలకు ఈ దేశంలో సాధనంగా వినియోగపడుతున్న వారిపై ప్రభుత్వం సరియైన చర్య తీసుకొన్నదని ఆయన చెప్పారు. ప్రజల నైతిక శక్తిని తగ్గించడానికి, సంక్షోభాన్ని సృష్టించడానికి భారత నడిబొడ్డులో పెకింగ్ అనుకూల వర్గం తం ఎత్తినదని ఆయన అన్నారు.



సింహళ ప్రధానిగా డడ్లీ సేనానాయకే

కొత్తప్రభుత్వంలో డి.సెల్వా, గుణవర్ధనేలకు స్థానం : సిరిమావో రాజీనామా

కొలంబో, మార్చి 25 :

సింహళం గవర్నర్-జనరల్ శ్రీ విలియంగోపల్లవ నేడు యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీ సేనానాయకేను పిలచి శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రభుత్వం స్థానే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

సింహళ ప్రధాన మంత్రి పదవికి శ్రీమతి సిరిమావో ఈ వేళ ఉదయమే తమ రాజీనామాను సమర్పించారు.

శ్రీ డడ్లీ సేనానాయకే సింహళం ప్రధాని కావడం ఇది మూడవసారి. 1952—53 లోను, 1960 లోను ఆయన ఆ పదవిని స్వీకరించారు.

సింహళ దేశపు ఎనిమిదవ ప్రధాని అయిన శ్రీ సేనానాయకే 15 మంది సభ్యులుగల కొత్త మంత్రి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

కొత్త మంత్రివర్గంలో 11 మంది యునైటెడ్ నేషనల్ పార్టీ సభ్యులు, ఇద్దరు శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ సభ్యులు (శ్రీ సి. పి. డి. సెల్వా, డబ్ల్యు. దహనాయకే), తమిళ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి. జి. పొన్నంబలం, మహాజన ఎక్సత్ పెరుమాన్ నాయకుడు శ్రీ ఫిలిప్ గుణవర్ధనే వున్నారు.

ప్రధాని పదవినుంచి వైదొలగిన శ్రీమతి బండార నాయకే ఇతర పక్షాలలో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి పరిశీస్తుండడంవల్ల కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఒకరోజు ఆలస్యం జరిగింది.

శ్రీమతి సిరిమావో నేటి ఉదయం తన రాజీనామాను సమర్పించిన కొలది సేపటికి కొలంబో రేడియోలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నెలకొల్పడం తనకు సాధ్యపడలేదని చెప్పారు.

శ్రీ డడ్లీ సేనానాయకే ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత సింహళ ప్రజలకు ఒక సందేశాన్నియిస్తూ, పట్టణాలలోని ఎర్లైలోని కార్మికులు, కర్షకుల సహకారాన్ని తాను కోరుతున్నానని, జాతి మతాలతో నిమిత్తం లేకుండా వారికి న్యాయం జరిగేటట్టు తాను చూడగలనని హామీ నిచ్చారు.

శ్రీ సేనానాయకే నేటి ఉదయం 9—30 గంటలకు గవర్నర్—జనరల్ దగ్గర నుంచి వచ్చిన పిలుపును పురస్కరించుకొని నేటి మధ్యాహ్నం 1—30 గంటలకు వెళ్లి ఆయనను కలుసుకొని ప్రధానిగా సమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరం

లండన్, మార్చి 25 : గత సోమవారం ఇర్కట్‌స్కాక అనువత్రిలో ఎడమ కంటిలోకు క్లాని కి శస్త్రచికిత్స చేయించుకున్న భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆరోగ్య పరిస్థితి చాల సంతృప్తికరంగా వున్నట్లు నేడు తెలియవచ్చింది

రష్యా ఉపగ్రహం

మాస్కో, మార్చి 25 : సోవియట్ యూనియన్ నేడు కాస్మోస్—64 అనే కొత్త ఉపగ్రహాన్ని ప్రయోగించినట్లు గాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

కృష్ణపట్టణానికి బుడమేరు పుళింపు సమస్య

రైల్వే బోరు పథకం ఏదీ లేదని శాసనసభలో ఏ సి. ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: బుడమేరును కృష్ణా నదిలోకి మళ్లించే విషయమై రైల్వే బోర్డు ఎలాంటి పథకాన్ని తయారు చేయలేదని పబ్లిక్‌వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో శ్రీ వి. విశ్వేశ్వరరావుకు తెలియజేశారు.

శ్రీ కె. మారారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, రాజంపేట తాలూకాలో చెయ్యూరు నదిపై తొగరుపేట గ్రామం వద్ద రిజర్వాయర్‌ను నిర్మించే పథకాన్ని నాల్గవ ప్రణాళికలో చేర్చే నిమిత్తం తుది రూపాన్ని ఇవ్వడం జరిగినదని, అందువల్ల పోతాపి గ్రామం వద్ద అదే నదిపై ఎడమవైపున వరద కటను నిర్మించే పథకాన్ని నిలిపి వేయడం జరిగినదని, తొగరుపేట రిజర్వాయరు పథకంవల్ల పోతాపిగ్రామానికి అవసరమైన రక్షణ కలుగ గలదని తెలిపారు.

కొత్త రైల్వే మండలం 6 నెలలు వాయిదా

గుంతకల్లుతో పాటు విశాఖ డివిజన్ కూడా చేర్చేందుకు ప్రయత్నిస్తామని శ్రీ ఎ.సి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 25 :

"దక్షిణ మధ్య రైల్వేమండలం" ఏర్పాటుచేసే ప్రతిపాదన మరో ఆరు మాసాలపాటు వాయిదా పడిందనీ, అందువల్ల ఆ మండలం, ఆదిలో అనుకున్న ప్రకారం ఏప్రిల్ మాసం నుంచి పని ప్రారంభించడనీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈవేళ శాసనసభలో తెలియజేశారు.

నూతన రైల్వే మండలం పూర్తి వివరాలు ఇంకా తెలియలేదనీ, గుంతకల్లు, వాల్తేరు డివిజన్లను దానిలో చేర్చాలన్న విషయమై కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయగలదనీ కూడా ఆయన చెప్పారు.

ఈవేళ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ. సర్వేశ్వరరావు, తదితరులు అడిగిన ప్రశ్నలకు పబ్లిక్‌వర్క్సుమంత్రి సమాధానం చెబుతూ రైల్వేశాఖ ఉన్నతాధికారులు కొందరు ముఖ్యమంత్రితో ఇటీవల చర్చలు జరిపినప్పుడు నూతన మండలంలో గుంతకల్లు డివిజన్‌ను ఉత్తరోత్తరా చేర్చే అవకాశాలు బాగా కనిపించాయని చెప్పారు.

ఈ సందర్భంలో వచ్చిన అనుబంధ ప్రశ్నపరంపరకు మంత్రి ప్రత్యుత్తర మిస్తూ, సికింద్రాబాదులో కార్యాలయాలకు తగు భవన సదుపాయాలు లేకపోయిందువల్లనే నూతన రైల్వేమండలం ఏర్పాటు వాయిదా పడిందన్న సూచనను ఖండించారు. కార్యాలయాల ఏర్పాటుకుగాను రైల్వేశాఖకు రాష్ట్ర ప్రభుత్వం పెక్కు భవనాలను చూపించిందని ఆయన తెలియజేశారు.

సికింద్రాబాదు కేంద్రంగా నూతన రైల్వే మండలాన్ని శీఘ్రగతిని ఏర్పాటు చేసే నిమిత్తం ఒక ప్రత్యేకాధికారిని నియమించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని కూడా పబ్లిక్ వర్క్సు మంత్రి చెప్పారు.

కేవలం పరిపాలనా సదుపాయాలను పురస్కరించుకునే నూతన మండలాలను ఏర్పాటు జరుగుతున్నదనీ, భాషాప్రయుక్త రాష్ట్రాలతో వీటికి ఎట్టి సంబంధం లేదనీ ఆయన వివరించారు.

శ్రీ విశ్వేశ్వరరావు : "దేశంలో కెల్లా సమాజసిద్ధమైన ఏకైక రేవు అయిన విశాఖపట్టణాన్ని అయినా నూతన మండలంలో చేర్చాలని పత్తిడి చేయాలి."

మంత్రి : "ప్రభుత్వం వీలైన చర్యలు తీసుకుంటుంది."

శ్రీయుతులు ఎ. సర్వేశ్వరరావు, వి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, వాడరేవు వద్ద నౌకలు ఆగేందుకు వీలుగా 100 అడుగుల పొడవున గట్టు కట్టేందుకు తయారైన పథకాన్ని నాలుగవ ప్రణాళికలో తాత్కాలికంగా చేర్చటం జరిగిందని తెలియజేశారు. చీరాల సమీపంలోని వాడరేవువద్ద సముద్ర సర్వే పూర్తి అయిందని కూడా ఆయన చెప్పారు.

తెలంగాణాలో ఆక్ట్రాయ్ రద్దు

ఏప్రిల్ 1 నుంచి వసూలు చేయవద్దని ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25 : ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుండి ఆక్ట్రాయ్ వసూళ్ళను విరమించవలసినదిగా తెలంగాణా ప్రాంతంలోగల మునిసిపల్ కమిటీలను అదేశిస్తూ ప్రభుత్వం యీనెల 20 వ తేదీన ఉత్తర్వు జారీచేసిందని, పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు శాసనసభలో చెప్పారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విషయంలోకూడ త్వరలో అలాంటి ఉత్తర్వులే జారీ చేయబడగలవనికూడ ఆయన ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు రాజధానిలో యీనెల ఒకటవ తేదీ నుండి 38 వస్తువులపై ఆక్ట్రాయ్‌పన్ను విధించుటను గురించి ప్రవేశపెట్టిన ఒక సావధాన తీర్మానంపై ప్రకటన చేస్తూ శ్రీ ఆలపాటి యీ విషయాన్ని వెల్లడిచేశారు.

ఏ యే వస్తువులపై ఆక్ట్రాయ్ విధించాలో, ఏ విషయమై కొందరు వర్తకులు కోర్టుకు వెళ్ళారో, తదనంతరం కోర్టు తీర్పును అనుసరించి హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ విధించిన ఆక్ట్రాయ్ విధింపు గురించి తయారు చేసిన జాబితా మొదలయిన గతచరిత్రనంతా వివరించి మంత్రి యిలా అన్నారు : "ఈ సంవత్సరం ఫిబ్రవరి 11 వ తేదీన కమిషనర్ ఉస్మాన్‌గంజిలో సెంట్రల్ బారికేడ్‌ను తనిఖీ చేసినప్పుడు, హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ చట్టం హెచ్ షెడ్యూల్ క్రింద హైకోర్టు తీర్పును అనుసరించి ఆక్ట్రాయ్ విధించదగు కొబ్బరి, చింతపండు, కాఫీ వంటి పదార్థాలపై ఆక్ట్రాయ్ వసూలు చేయటం లేదని గమనించారు. అందువల్ల వాటిపై కూడ ఆక్ట్రాయ్ వసూలు చేయాలని ఆయన ఆదేశాలు జారీచేశారు. అందుకు సంబంధించి కమిషనర్ లిఖితపూర్వకమైన ఆదేశాలు జారీ చేసేలోగా ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి—ఆక్ట్రాయ్‌ని రద్దుచేయాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రకటించబడింది. దరిమిలా ఫిబ్రవరి 27 వ తేదీన, కమిషనర్ ఫిబ్రవరి 11 ఆక్ట్రాయ్ నిబ్బందికి యిచ్చిన మౌ

(మిగతా 3 వ పేజీలో

లోక్‌సభనుండి ప్రతిపక్షాల నిష్క్రమణ

కేరళపై వాయిదా తీర్మానానికి సభాపతి అనుమతించని కారణంగా

న్యూఢిల్లీ, మార్చి 25 : కేరళలో రాష్ట్రపతి పరిపాలన తిరిగి ప్రవేశపెట్టిన ఫలితంగా ఉత్పన్నమయిన పరిస్థితులను చర్చించాలని లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టదలచిన వాయిదా తీర్మానానికి సభాపతి అనుమతి నిరాకరించిన ఫలితంగా, కమ్యూనిస్టు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నేడు సభనుండి వెళ్ళిపోయారు.

అంతకుముందు సభాపతి తన గదిలో ఈ తీర్మానం ప్రతిపాదనకు అనుమతి యివ్వలేదు. అయినప్పటికీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు (శ్రీమతి రేణుచక్రవర్తీ, శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్, సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన శ్రీ మధూ లిమాయే తిరిగి యీ విషయాన్ని సభలో ప్రస్తావించారు.

ప్రతిపక్ష సభ్యులు సభా కార్యకలాపాలకు అవరోధం కల్పిస్తున్నారని, వారిపై క్రమశిక్షణ చర్య గైకొనాలని శ్రీయుతులు రఘునాథ్ సింగ్, వి. సి. శుక్లా మొదలుగాగల కాంగ్రెస్ సభ్యులు సభాపతిని కోరారు.

విద్యుత్సౌధ్ పోరాటంలో విషవాయువు ప్రయోగం గురించి చర్చించాలని కొందరు సభ్యులనుండి అందిన అభ్యర్థన ప్రధానికి తెలిపినట్టుగా సభాపతి అన్నారు. తాను సభాపతి ఆయన కార్యాలయంలో కలుసుకొన్నప్పుడు ఆ విషయం తెలుపలేదని శ్రీమతి రేణుచక్రవర్తి అన్నారు.

ఆ విషయంపై ప్రధాని ప్రసంగి వాలని పలువురు కాంగ్రెస్ ప్రతిపక్షసభ్యులు కోరడం, ప్రధాని చర్చలో జోక్యం చేసుకోవడం జరిగిన పిమ్మట, సభా కార్యక్రమ నిర్వహణలో సహకరించవలసిందిగా సభ్యులకు సభాపతి విజ్ఞప్తి చేశారు.

సభలో తిరిగి ప్రశాంతి ఏర్పడేలోగా, కేరళలో ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారనీ ఆ విషయంపై చర్చకు అవకాశం కల్పించాలని యస్. యస్. పి. సభ్యుడు మణిరావ్ బాగ్రీ బిగ్గరగా అరిచారు.

ఈ విషయంలో ప్రజలకు ఆవేశం కలిగిందనీ కేరళలో ఉద్రిక్తత నెలకొన్నదనీ అందుచేత సత్వరమే చర్చించాలని ప్రొఫెసర్ పారేస్ ముఖర్జీ అన్నారు.

సభాపతి తమ పలుకుబడిని ఉపయోగించి, ఈ విషయంపై చర్చకు సమ్మతిస్తున్నట్టు ప్రభుత్వంచేత హామీ ఇప్పించాలని ఆయన కోరారు.

శ్రీ నందా నిన్నటి రోజునే ఈ విషయంపై ప్రకటన చేశారనీ, ఆ సందర్భంలోనే పెక్కు

(మిగతా 3 వ పేజీలో

'తప్పుగా ప్రకటనలు చేస్తే విచారం వెల్లడించడం మంచిది'

శాసనసభలో మంత్రులకు, సభ్యులకు సభాపతి సూచన : ముఖ్యమంత్రి ప్రకటనపై రభస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25 : ఒక మంత్రిగాని, సభ్యుడుగాని సభలో ఏదైనా ప్రకటన పొరపాటుగా చేసినప్పుడు, ఏవేవో వివరణలు చేసేకంటే, విచారం వ్యక్తం చేయటం ఉత్తమమని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ వేళ శాసన సభలో వ్యాఖ్యానించారు.

మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరు పదవికి అభ్యర్థుల నియామకానికి సంబంధించి కొన్ని రోజుల క్రితం తాము ఇచ్చిన సమాధానాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివరించిన వెనువెంటనే సభాపతి ఈ వ్యాఖ్యానం చేశారు.

సభలో పొరపాటు ప్రకటన చేసినందుకు ముఖ్య మంత్రిపై తాము పొక్కుల తీర్మానాన్ని తీసుకురాదలచినట్లు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నోటీసు ఇచ్చారని ప్రశ్నోత్తరాల సమయం సమాప్తమైన వెంటనే సభావారి సభ్యులకు తెలియజేశారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరుగా మహిళే నియమించాలని ఎక్కడా లేదని ముఖ్య మంత్రి సభవారికి చెప్పారని శ్రీ వావిలాల పేర్కొన్నారు. ఆ పదవికి స్త్రీ పురుషులనే నిషిద్ధ లేకుండా ఎవరినైనా వేయవచ్చునని ముఖ్యమంత్రి అన్నట్లు కూడా శ్రీ వావిలాల తమ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ విషయానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను శ్రీ వావిలాల సభాపతికి అందజేశారు. మహిళా సంక్షేమశాఖ డైరెక్టరు పదవిలో మహిళే ఉండాలని ఆ ఉత్తర్వు స్పష్టంగా పేర్కొన్నది.

ఈ విషయమై ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రత్యుత్తరం నుంచి, శ్రీ వావిలాల అందజేసిన ప్రభుత్వ ఉత్తర్వునుంచి అవసరమైన భాగాలను సభాపతి సభవారికి చదివి వినిపించారు. ఈ సందర్భంలో తాము చెప్ప వలసింది ఏదైనా ఉన్నదా? అని ఆయన ముఖ్య మంత్రిని అడిగారు.

ఆ మీదట కాంగ్రెసు సభ్యుడు శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఒక ధర్మ సందేహాన్ని వ్యక్తం చేస్తూ, ఒక మంత్రి లేదా సభ్యుడు పొరపాటు ప్రకటన ఏదైనా చేసినప్పుడు సభవారి పొక్కులకు భంగం కలిగినట్టు భావించనక్కరలేదని సభాపతి నిన్న ఇచ్చిన రూలింగ్ దృష్ట్యా, ప్రస్తుతం శ్రీ వావిలాల తెచ్చిన పొక్కుల తీర్మానాన్ని పరిశీలించరాదని సూచించారు. ఈ

(మిగతా 5 వ పేజీలో)

అతిమూత్ర రోగులందరికీ ఉచిత సలహాలు
మూత్రముద్వారా చక్కెర వెళ్లడమే "డయాబెటిస్" అతిమూత్రవ్యాధి. (చక్కెరలేకుండ తరచుగా మూత్రం విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అని పిలవబడును. (Diabetes insipidus) అనబడును. అతి తాకలి, దాహము, శరీర పోవుట ఈ వ్యాధియొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, కాలేయము బలహీనమగుట మున్నగునవికూడ పొడసూపవచ్చును. కున్నచో దృష్టి మాంద్యము, నిద్రలేమి, కీళ్ళవాతము, మానసిక ముప్పుగురావటికి దారితీయవచ్చును. ఇటువంటి లక్షణములు ఖన్‌జెక్షన్లు, కటిక ఎత్తుములు, ఉపవాసములు లేకుండ అవతగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. వి:
VENUS LABORATORIES (A.P) P.O. BO
AT
1ST VITAL PRODUCT
ఇండియా లిమిటెడ్

చల్లగాలినిచ్చే గణేష్ డిలైట్ ఫానులనువాడండి



అత్యధిక వేగం రహస్యమైన యూనిట్ విద్యుత్తు వినియోగానికి చక్కటివిగా గాలి నిస్తాయి.

శ్రీ గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
(సాంకేతిక విభాగం)
64.65 సంపత్ రోడ్డు, న్యూ దిల్లీ-15.

శ్రీ గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, కిషోరగంపౌక్, విజయవాడ—1; తెలంగాణా సేల్స్ డిస్ట్రిబ్యూటర్లు. ప్రదీప్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఎ. పి) విజయవాడకు డిస్ట్రిబ్యూటర్లు : జస్టిస్ ఎలెక్ట్రికల్స్, కాన్వెంటు వీధి, విజయవాడ—1. డి. జి. ఎస్. & డి. ఫికిన్, పంజాబ్, సైనూర్‌వారు మెదము పాడిన రేట్ కాంట్రాక్టు పట్టీలో గలదు.

గుంతకలు మునిసిపాలిటి

నోటీసు

"హనుమేనగర్" నందు తక్కువ రాబడి గలవారి గృహవసతి పథకము క్రింద కట్టించి యున్న ఇండ్లను స్వంతమునకు తీసికొని వాయిదాల పద్ధతిన చెల్లించుకొనుటలో ఆసక్తిగలవారి నుండిదరఖాస్తులుకోరబడుచున్నవి.దరఖాస్తులు గుంతకల్లు మునిసిపాలిటి ఆఫీసునుండి, ఫారము ఒకటికి రెండు రూపాయలు వంతున చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగు జమరాదు. దరఖాస్తులు 1-4-65 తేదీనుండిఅందుకొనబడును.

గుంతకల్లు, 19.3.65. } ఎం.ఎస్.వరప్రసాదరావు, కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

మద్రాసు అడిషనల్ సిటి సివిల్ జడ్జి కోర్టులో

జి. రమణారెడ్డి ...పిటీషనర్
కృష్ణవేణి..... రెస్పాండెంట్.

పిటీషనరుకు రెస్పాండెంట్‌తో గల వివాహ సంబంధమును రద్దుపర్చుటకై దాఖలు చేసిన పై పిటీషన్ రెస్పాండెంట్ హాజరు నిమిత్తము 3.4.65తేదీ ఉ. 10—45గంటలకువాయిదా వేయబడియున్నది. అట్లు హాజరుకానియెడల ఎక్సుపార్టీగా విచారించి, తీర్మానించబడును

వి జానకిరామన్, వి గణపతి
పిటిషనర్ అడుకేట్లు

నిర్యాణం



తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, ముమ్మిడివరం వాస్తవ్యులు శ్రీ॥ శే॥ విళ్ల గణపయ్య గారు

వారి సోదరులు ది. 18—3—65 న తేదీ సాయంత్రం గం॥ 5 లకు తన కుమారులు బదుగురిని, కుమార్తెలు యిద్దరిని దుఃఖసాగరమున ముంచి పరమపదించినారు. వి 29—3—65 తేదీని పెద్ద కార్యము ముమ్మిడివరం గ్రామంలో వారి సన్నిహితులందు జరుపబడును. ఇట్లు సోదరుడు,

విళ్ల గోవిందరావు

ది హైదరాబాద్ సెంట్రల్ కో ఆప్ యూనియన్ లిమిటెడ్.

గన్ ఫౌండ్రీ, హైదరాబాద్

ది కో ఆపరేటివ్ ట్రయినింగ్ కాలేజి ప్రకటన

ది జూనియర్ కో ఆపరేటివ్ నాన్—అఫిషియల్ సర్టిఫికేట్ (డిప్లమా—ఇన్—కో ఆపరేషన్) పబ్లిక్ పరీక్షలు 1965 మేనెల 20 తేదినుండి 27వ తేదివరకు సెంట్రల్ కో ఆప్ యూనియన్, గన్ ఫౌండ్రీ, హైదరాబాద్, వారి ఆవరణములో జరుపబడును. హైదరాబాద్, కో ఆపరేటివ్ ట్రెయినింగ్ కాలేజీలో ట్రెయినింగ్ పొంది, పరీక్షలో తప్పి, వరుసగా మూడు పరీక్షలకు హాజరగుటకు అర్హులైన అభ్యర్థులు, యీ పరీక్షలకు హాజరగుటకు దరఖాస్తు చేయవచ్చును. తప్పిపోయిన విద్యార్థులు, 50% అంతకంటే యెక్కువమార్కులు పొందిన సబ్జక్టులలో తప్ప మిగత సబ్జక్టుల కన్నింటికీ కూర్చొనవచ్చును. పరీక్ష రుసుము రు. 10/—తో పోస్టు ద్వారాగాని, లేక స్వయముగాగాని దరఖాస్తులు దాఖలుపర్చుకొనుటకు ఆఖరుతేది 30—4—65 యూనియన్ ఆఫీసులో 0—20 పైసలు చెల్లించి, దరఖాస్తు ఫారములు పొందవచ్చును. పోస్టు ద్వారా తెప్పించుకొనగోరువారు స్వంత అడ్రసు వ్రాసి, పోస్టుబిళ్లలు అంటించిన కవరు జతపర్చి పంపవలెను.

శ్రీ కిటర్

టంగుటూరు గ్రామ పంచాయతీ - టెండరు నోటీసు

ఒంగోలు తాలూకా, టంగుటూరు గ్రామ పంచాయితీకి యీ క్రింద తెలిపిన పనులు చేయుటకును, సప్లయి చేయుటకును సీల్డు టెండర్లు 31—3—1965వ తేది సా. 3—00 గంటలోగా తీసికొనబడి, అదేరోజు సా. 4—00 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారముతోబాటు డిపాజిట్టు చెల్లించిన రసీదు జతపరచని టెండర్లు నిరాకరించబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును

క్రమ సం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు.	రు.
1.	టంగుటూరు పంచాయితీ పార్కునకు రివిట్ మెంటు కట్టుట.	3,900/—	195/—
2.	టంగుటూరు పంచాయితీలోని 'వాణిపురం' నకు దక్షిణ వైపునవున్న కల్‌వర్టునకు రిపేర్లు ...	650/—	35/—
3.	టంగుటూరు పంచాయితీలోని 'రైల్వే ఫీడరు' రోడ్డునకు రిటైనింగ్ వాలు నిర్మించుట. ...	1,900/—	95/—
4.	టంగుటూరు పంచాయితీలోని 'పురం'మరియు దేవాలయంవద్దనున్న పైపుకల్వర్టులకు రిపేర్లుచేయుట	1,600/—	80/—
5.	టంగుటూరు పంచాయితీలోని 'చెల్లమ్మ తోట' రోడ్డునకు మెటలు వేయుట. ...	1,600/—	80/—
6.	1965—66 సంవత్సరమునకు ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. ...		25/—
7.	1965—66 సంవత్సరమునకు ఆఫీసుకు కావలసిన కన్‌సర్‌వెన్సీ సామానులు సప్లయిచేయుట.	—	10/—
8.	1965—66 సం.ములో కంపోస్టును యూరియాకు వారమునకు ఒకసారి తోలుటకుగాను బండి ఒకటికి రేటు. ...		5/—

టంగుటూరు గ్రామ పంచాయితీ తేది 20—3—65 } (సం) ఎ.వి యస్ గోపాలకృష్ణమూర్తి, కార్యనిర్వాహణ అధికారి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్స్ వింగ్)

టెండరు నోటీసు నెం 22/CC/64.65 తేది 18-3-1965

గడువు తేదీ : 6 4.1965

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, నాగార్జునసాగర్ డామ్, విజయపురి నార్త్, మిరియాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే సీల్ చేసిన టెండర్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వము మరియు యితర రాష్ట్ర ప్రభుత్వములకు చెందిన రిజిస్టర్డు (ఎ) తరగతి కంట్రాక్టర్ల నుండి 6—4—1965 తేది సా. 4 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లు ఆదేరోజు సా 4—15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు, యితర డాక్యుమెంట్లు సెట్టు ఒకటికి రు. 5—10 పైసలు చెల్లించి, తేది 25—3—1965 నుండి 5—4—1965 వరకు పై అధికారి కార్యాలయములో ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

క్రమ సం.	పని పేరు	డిపాజిటు చేయవలసిన ధరావత్తు సొమ్ము	పూర్తిచేయు కాంట్రాక్టు బడవలసిన కాలము	విధము
		రు.		
1	నదినుండి యు, దాని ఉపయు కుడిగటు బాదింగ్ కుడి గట్టుమీద యునుక నవ యి 000 యూనిట్లు 50 యూనిట్ల చేయుచెను	9,000/—	2 నెలలు	K2

పండి కుడి గట్టు నకు నేరుకొనుటకు యునుక పండు. పంచెనవద కోడు సీసుగా పెట్టుటకు అనుమతించబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్ట్స్ వింగ్) డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 7P/8/1965

శ్రీశైలమునందు "సిమెంట్ సిలోస్" సప్లయి చేయుటకు మరియు ఎరక్షన్ చేయుటకు అవసరమైన పూర్తివివరములనుదూష్టి కేటులో జతపరుస్తూ, యీ క్రింద సంతకము దారునిచే, సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి.

టెండరులన్నియు 1—5—1965 తేదీ మధ్యాహ్నం 2 గంటవరకు అందుకొనబడి, అదేదినము మధ్యాహ్నం 3 గంటలకు అప్పట్లో హాజరుకాగోరు టెండర్లు లేక వారి ప్రతినిధులయెదుట తెరువబడును. టెండరు ఫారములు సెట్టు విలువ సేల్సుటాక్సుతో సహా చేరి రు. 5—10. టెండరు ఫారములు, షరతులు మరియు పూర్తివివరములుగల స్పెసిఫికేషనులు, డ్రాయింగులు, బయానా సొమ్మువివరములు కావలసినవారు టెండరు ఫారము సెట్టు ఖరీదు చెల్లించి, పని దినములలో 1—4—65 తేదీనుండి 24—4—65తేదీలోగాయే పని దినములోనైన పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు విలువ తిరుగుజమరాదు దానిని బ్యాంకుడ్రాఫ్ట్‌రూపములో ఆంధ్రప్రదేశ్,కర్నూలుజిల్లా, మార్కాపురమునందలి స్టేట్‌బ్యాంకుఆఫ్ ఇండియా బ్రాంచీమీదబ్యాంకు డ్రాఫ్ట్ రూపములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్‌షాపులండ్ స్టోర్సు డివిజన్,శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం, కర్నూలుజిల్లా ఆంధ్రప్రదేశ్‌వారి పేరు మీద చెల్లించవలెను లేక ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలు లేక సబ్ ట్రెజరీలయందు "P W Remittances-III.OtherRemittances" అనే ఖాతాకు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర జమకట్టి, పొందిన బ్యాంక్ డ్రాఫ్ట్ లేక చలానా, దరఖాస్తులకు జతపర్చి పంపవలెను. టెండరుడాకుమెంట్లకై పంపు దరఖాస్తుల కన్నిటికి, రు. 5—10 లకు చలానా లేక బ్యాంకిడ్రాఫ్టు జతపర్చి సూపరింటెండింగ్ ఇంజనీరు మెకానికల్, సర్కిల్ శ్రీశైలం ప్రాజెక్టు, రెడ్‌హిల్స్, హైదరాబాదు—4 వారికి పంపవలెను.

తేది 24—4—65 తరువాత టెండరు డాకుమెంట్లు విక్రయించుటకై దరఖాస్తులు అందుకొనబడవు. టెండరుఖరీదు క్రిందపోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు ఏ స్థితిలో కూడా అంగీకరింపబడవు. (సి సంజీవరావు)

రెడ్‌హిల్స్,ఇంజనీరింగ్ రిసర్చిలాబ్స్,ప్రక్కన హైదరాబాద్—4. (ఫోన్ : 34094)

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

సర్వే ఆఫ్ ఇండియా

తాత్కాలికమైన 5 టోపోగ్రాఫిక్ "ఏ" ఖాళీలకు, (4 ఖాళీలు షెడ్యూల్డు కులములకు , ఒకటి షెడ్యూల్డు తెగలకు కేటాయింపు అయినవానికి) ఆంధ్ర ప్రదేశ్‌లో నివసించు షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులనుండి అభ్యర్థి స్వదస్తూరిలో 5 ఏప్రిల్ 1965 తేదీకి తమ ఆఫీసుకు చేరునట్లుగా డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిచే తెలియపర్చబడును. ఇన్‌టర్వ్యూకుహాజరగుటకై చేయు ప్రయాణమునకు సంబంధించిన రైల్వే రసీదు లేక బస్‌టిక్కెట్టు దాఖలువర్చినయెడల రెండువైపుల ప్రయాణమునకు III వతరగతి సింగిల్ రైల్వే పాసింజరు రేట్లుగాని/బస్ ఛార్జీలుగాని, రాల్సు ప్రకారము అభ్యర్థులకు ఇవ్వబడును. ఇన్‌టర్వ్యూ మరియు మెడికల్ తేదీ తేదీలు యందు యీ డబ్బు చెల్లించబడునని అభ్యర్థులు తలచకూడదు. మొదట ఉద్యోగములో చేరుటకు టి. ఎ. ఇవ్వరు. తగిన అర్హతలు గల షెడ్యూలు కులములు షెడ్యూలు తెగల అభ్యర్థులు, యీ ప్రకటనను ఎంప్లాయిమెంటు ఆఫీసరు గుర్తునకు తెచ్చి, తమ పేరు ఎంప్లాయిమెంటుయెక్సుచేంజియందు రిజిస్టరు చేసికొనవచ్చును .అసం పూర్తి వివరములుఇచ్చిన అసమగ్రమైన దరఖాస్తులు గమనింపబడవు. ప్రభుత్వోద్యోగులు తమ అధికారుల ద్వారా తమ దరఖాస్తులు పంపుకొనవలెను.

DA-25(180)|64

సమస్యపై తీర్పుపై పిలలమర్రి విమర్శ

హైదరాబాద్, మార్చి 24 : గృహ నిర్మాణశాఖామంత్రి శ్రీ అంపాటి వెంకట్రాజయ్యపై సంజీవరెడ్డినగర్‌లో ఇళ్ల కేటాయింపుపై హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించే వీలులేదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇచ్చిన తీర్పును ప్రతిపక్ష నాయకుడు శ్రీ వెంకటేశ్వర్లు విమర్శించారు.

మంత్రులు తప్పు ప్రకటనలుచేసినప్పించుకొనేందుకు ఈ తీర్పువల్ల అవకాశం వస్తున్నట్లున్నదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

శ్రీ వెంకటేశ్వర్లును సభాపతి మాట్లాడనీయకుండా, ఆయనను కూర్చోవలసిందని కోరారు. తమ తీర్పు ఇచ్చిన తర్వాత చర్చ జరపడానికిఅంగీకరించేదీలేదని సభాపతితెలిపారు.

శ్రీ వెంకటేశ్వర్లు మరల మాట్లాడడానికి ప్రయత్నించారు. శాసనసభలో తప్పు ప్రకటనలు సహాభాక్కులకు భంగమని తాము నిర్ణయించే పక్షంలో, ఈ విషయంలో అనేకమంది సభ్యులు తప్పు చేసినట్లు చెప్పవలసి ఉంటుందని సభాపతి చెప్పారు.

మరం శ్రీ వెంకటేశ్వర్లు ఏదో చెప్పడానికి లేవబోయారు కాని సభాపతి అంగీకరించలేదు. అంత ప్రతిపక్షం బయటికి వెళ్లిపోతోందని శ్రీ వెంకటేశ్వర్లు ప్రకటించి, తమపార్టీ సభ్యులతో ఆయన సభనుండి వెళ్లిపోయారు. స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు తమపార్టీ సభ్యులతో శ్రీ వెంకటేశ్వర్లును అనుసరించారు.

శాసనసభలో "సత్యంవద" అన్నసూక్తి ఉన్నదేకాని యిక్కడ ఆచరణలో "సత్యంవధ" జరుగుతున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభాపతితో అన్నారు. మంత్రులు తప్పు ప్రకటనలు చేస్తున్నప్పుడు సభ్యుల హక్కులను కాపాడవలసినదిగా ఆయన సభాపతిని కోరారు.

కొంతసేపటి తర్వాత వాకౌట్ చేసిన సభ్యులు తిరిగి సభలోనికి వచ్చారు. ఒక సావధాన తీర్మానంపై ప్రకటన సందర్భంగా ఈ విషయం మరల యీ రీతిగా వస్తానని ఎచ్చింది. సభాపతి తమ పూర్వాభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూ, కమ్యూనిస్టు సభ్యుల నుద్దేశించి, "మీరు నా కిచ్చిన గౌరవానికి కృతజ్ఞత" అన్నారు.

—:o:—

శ్రీ ముదిరాజ స్వామి నిరాహారదీక్ష విరమణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24—రాష్ట్ర శాసనసభ గేటు ముందు నిరాహార దీక్ష చేస్తున్న నల్గొండజిల్లా వాస్తవ్యుడు శ్రీ ముదిరాజస్వామి నేడు పోలీసుల కోర్కెలపై ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనను పురస్కరించుకొని తన దీక్షను విరమించుకొన్నారు.

శ్రీయుతులు రంగారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, టి. కె. ఆర్. శర్మ, ధర్మ భిక్షం గార్లు ముఖ్యమంత్రి ప్రకటన సారాంశాన్ని శ్రీ ముదిరాజస్వామికి తెలియజేసి, ఆయన తన దీక్షను విరమించేటట్లు చేశారు.

సర్వశ్రీ ఎం. వరహాలరాజు, మీర్ జమీన్ ఆలీ గారలను తాత్కాలికంగా పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్లుగా నియమించారు.

ఏజెంట్లు కావలెను

మా సిల్కు కాటన్ తివాసీలు, బెడ్‌షీటులు, సిల్కు షర్టింగులు, సిల్కుచీరెలు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు కమిషనుపై ఏజెంట్లు కావలెను. The Ganesh Industrials, P.B.No 26, Bhavani Tamilnad)

కావలెను

ఆంధ్రా ఎవాంజెలికల్ లూథరిన్ చర్చ

హయ్యర్ సెకండరీ స్కూల్స్, హైస్కూల్స్, మరియు ట్రైనింగ్ స్కూల్స్

గుంటూరు, నెల్లూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని పై పాటశాలలో పని చేయుటకై పూర్తి అర్హతలుగల ఉపాధ్యాయులనుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఇంగ్లీషు, మాథెమాటిక్స్, సైన్సు, సోషియల్ స్టడీస్, తెలుగులలో ఎం.ఎ.బి.యిడి., లేక ఎం. ఎస్‌సి., బి.యిడి.
2. ఇంగ్లీషు, మాథెమాటిక్స్, సైన్సు, సోషియల్ స్టడిస్ మరియు తెలుగులో బి.ఎ.బి.యిడి. లేక బి.ఎస్‌సి.బి.యిడి.,
3. తెలుగు పండితులు గ్రేడు I & II
4. హిందీ పండితులు గ్రేడు I & II
5. డ్రాయింగు, సూయింగ్, మ్యూజిక్, క్రాఫు టీచర్లు, టి.టి.సి. లోపాటు.
6. హయ్యర్ గ్రేడు లేక డిప్లమో కలిగియున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు.
7. బి. కామ్., బి.యిడి., లేక షార్ట్‌హాండ్, టైపురైటింగ్‌లో టి. టి. ఎస్. లో సెక్రటేరియల్ లేక కమర్షియల్ టీచర్లు.
8. హోమ్ సైన్సు డిప్లమోలో డొమెస్టిక్ సైన్సు టీచర్లు.

దరఖాస్తుల కాపీలను అయా జిల్లా విద్యాశాఖాధికారులు లేక యిన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్‌వారికి దాఖలు చేయవలయును.

నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1/- నుమనిఆర్డరుద్వారా లేక స్వయముగా చెల్లించి క్రింది చిరునామాగలవారినుండి పొందవచ్చును.

చేల్ మన్,
ఏ ఎల్.సి. కమిటీఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
పోస్టు బాక్సు నెం.231, అస్సెంబ్లీ భవనము,
గుంటూరు – 2.

సోమశిల ప్రాజెక్టు పథకం సమగ్రంగా అమలు చేయాలి

వ్యవసాయానికి వాడే విద్యుచ్ఛక్తి రేటులో రాయితీ యివ్వాలని శాసన సభ్యుల సూచన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, మార్చి 25 : సోమశిల ప్రాజెక్టును సవరించిన పథకంగా గాక, సమగ్ర పథకంగా నెల్లూరు జిల్లాలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు లాభం కలిగే రీతిన, నాలుగో ప్రణాళికలో తప్పని సరిగా అమలు జరపాలని నేడు శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి సి కొండయ్య గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

నేడు పబ్లిక్‌వర్క్సు శాఖకు సంబంధించిన అంశాలపై శాసన సభలో రెండవనాటి చర్చ జరిగింది.

ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షస్థానంలో వున్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులు చాలామంది వ్యవసాయానికి విరివిగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ, మైనర్ ఇరిగేషన్ పథకాలకు ప్రాధాన్యం యివ్వాలనీ, ఒక పథకం ప్రకారం అన్ని జిల్లాలోను రస్తాలు వృద్ధిచేయాలనీ సూచించారు.

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త (కాంగ్రెస్): "విద్యుచ్ఛక్తి విషయంలో మనం చాలా వెనుకబడి వున్నాం. ఉత్పత్తి పెంచటానికి బాగా కృషిచేయాలి. వ్యవసాయానికి ఎక్కువగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి."

"రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ధైర్యంగా ప్రధాన మంత్రి ముందు పెట్టినందుకు అభినందిస్తున్నాను."

శ్రీ సి. డి. నాయుడు (స్వతం): "అధికోత్పత్తి కావాలంటే, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమం విరివిగా అమలుజరపాలి. దీని ప్రాధాన్యతను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించడం సంతోషం."

"చిత్తూరుజిల్లాలో కాజా అనే చెరువును బాగుచేస్తే 5000 ఎకరాలు సాగు అవుతుంది. కాని చాలా అశ్రద్ధ జరుగుతోంది."

శ్రీ జి. సి. కొండయ్య (కాంగ్రెస్): "విద్యుచ్ఛక్తి వినియోగం విషయంలో పెద్ద పరిశ్రమలదారులకు ప్రత్యేక కాంట్రాక్టు రేటుకు నూటికి 59 వంతులు ఇస్తున్నారు. వ్యవసాయంతోబాటు ఇతర అవసరాలకు అన్నింటికీ 41 శాతం మాత్రం లభిస్తోంది. కాని పెద్దపరిశ్రమలదారుల వద్దకంటె, ఇతరులకు పెచ్చరేటుకు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయానికి ఎక్కువగా సరఫరా చేయడమే గాక, రేటులో కూడా రాయితీలు కలిగించాలి."

"నాగార్జునసాగర్‌పై ఇంతవరకు ఇన్ని కోట్లు ఖర్చుపెట్టినా నేటికీ 100 ఎకరాలు కూడా సాగులోకి రాలేదు. నా అభిప్రాయంలో ఇలాంటి పెద్ద ప్రాజెక్టుల విషయంలో ప్లానింగ్ లోపభూయిష్టంగా వుంది. ఖర్చితంగా ఏ యే ప్రాంతాలలో నాగార్జునసాగర్, కనుపూరు, కావేరి కాలవలు ప్రవహిస్తాయో సక్రమంగా సర్వే చేయించి ప్రజలకు తెలియపర్చాలి."

"సోమశిల ప్రాజెక్టును నాలుగో ప్రణాళికలో చేర్చినందుకు సంతోషం. కాని సవరించబడిన పథకం ఏమంత ప్రయోజనకరంగా వుండదని నా భావం. అందుచేత సమగ్ర పథకం అమలుజరిపి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలు లాభపడేట్లు చూడాలి".

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ): "నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి చేయాలి. మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి".

శ్రీ టి. కె. ఆర్. శర్మ (ఎస్. ఎస్. పి.) "తుంగభద్రనుండి కృష్ణాడెల్టాలో రెండవ పంటకు నీరు వస్తుందా రాదా అనేది స్పష్టం చేయాలి. హైవేస్ కార్మికుల కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి."

"గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలను ఒక పద్ధతి ప్రకారం అమలుజరపాలి."

"కొవ్వూరు తాలూకాలో పి. డబ్ల్యు. డి. మంత్రితో చెందినవారు లక్షాపదిహేలంపాయలు రైతులవద్దనుండి వసూలుచేశారని ఆరోపణలు వచ్చాయి. అలాగే రేవులపాడు ప్రాజెక్టు క్రింద కాంట్రాక్టర్లు ఇష్టంలో అశ్రిత పక్షపాతం వుందనే విమర్శ కూడా ఉంది. ఈ విషయాలు నివారించాలి."

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెస్): "పంటధార ప్రాజెక్టును ఇప్పటికైనా సత్వరం అమలు జరపాలి. కేవలం 14 కోట్లు ఖర్చు వెడితే 3వ్వర లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి."

"పాతపట్నం తాలూకాలో రోడ్లు అభివృద్ధి చేయాలి."

శ్రీ ఎ. రంగారెడ్డి (కాంగ్రెస్): "నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల పరిసరాలు ఎక్కువగా నల్గొండ జిల్లా ప్రజలకు లభించేట్లు చూడాలి. వెనుకబడిన నల్గొండజిల్లాలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధవహించాలి.

శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ(మజ్లిస్) "రాజధానలో నీటిసరఫరాను మెరుగుపరిచాలి. బందెడు నీళ్ళకోసం అర్ధరాత్రిలేచి సంపులవద్ద పడిగాపులు కాస్తున్నారుపాపం."

శ్రీ బి. సూర్యనారాయణ (కాంగ్రెస్ : "పీలేరునల్లి తాలూకాలో గడిగెడ్డ పథకం అమలుజరపాలి. రు. 10 లక్షల ఖర్చుతో నాలుగువేల ఎకరాలకు లాభం చేకూరుతుంది. అలాగే చంపావతి పథకం రు. తొమ్మిది లక్షల ఖర్చుతో అమలుజరిపితే, నాలుగైదు వేల ఎకరాలు సాగులోకి వస్తాయి."

"విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో వెటుకబడిన శ్రీకాకుళంజిల్లాలో వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలి."

పోచంపాడు ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాలవారికి నష్టపరిహారం త్వరగా యిచ్చి వారికి పునరావాస సౌకర్యాలు కల్పించాలని శ్రీ పి. నర్సారెడ్డి (కాంగ్రెస్) ఈ పద్దుపై మాటాడుతూ చెప్పారు.

శ్రీ నరసారెడ్డి ఇలా అన్నారు : "ఈ ప్రాజెక్టుక్రింద 34 గ్రామాలు, 15 వేల కుటుంబాలు దెబ్బతింటున్నాయి. రిజర్వాయర్‌లో నీరు చేరేలోపలనే ఇన్ని కుటుంబాలు కొత్త ప్రదేశాలలో స్థిరనివాసం కల్పించుకునేట్లు చూడాలి. రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. అధికారులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను."

"ఆదిలాబాద్ జిలాలో స్వర్ణప్రాజెక్టుకు నల్బై లక్షలు కేటాయించారు. 1959లో పని ప్రారంభించారు. అది ఇంకా పూర్తి కాలేదు. పదిలక్షల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టారు. గనుక మధ్యరకం ప్రాజెక్టుల పని త్వరగా పూర్తిచేయాలి."

ఈ సమయంలో సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఆశీనులయ్యారు.

శ్రీ నరసారెడ్డి ఇలా అన్నారు : "ఇంతవరకు 159 గ్రామాలకు మాత్రమే తెలంగాణాలో విద్యుచ్ఛక్తి ఇచ్చారు, 800 కుపైగా ఆంధ్రలో ఇచ్చారు. మరి ప్రత్యేక సౌకర్యాలు చేస్తేనేగాని వెనుకబడిన తెలంగాణా ముందుకు రాలేదు. ఆంధ్ర, తెలంగాణాలలో 2: 1 నిష్పత్తిలో ద్రవ్యవ్యయం చేయాలి. తెలంగాణా గ్రామాలకు విద్యుచ్ఛక్తి వ్యాప్తికి అధనంగా కేటాయించాలి. పెద్ద వాగుపై ఆదిలాబాద్‌జిల్లాలో వంతెన కడితే గాని అసిఫాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు రోడ్డు అడ్డదారి ఏర్పడదు. ఆదిలాబాదు జిల్లాలో అడవుల రస్తాలు పెంచాలి. మా వెనుకబడిన జిల్లాలో రస్తాలకు, వంతెనలకు అదనపు ద్రవ్యాన్ని కేటాయించాలి."

శ్రీ ఎం.రామగోపాలరెడ్డి(ఇండి):"ప్రభుత్వపాత ప్రాజెక్టులయెడ, కొత్త ప్రాజెక్టుల విషయమై సమాన శ్రద్ధనే చూపిస్తున్నది. నిజాంసాగర్ రిజర్వాయర్‌లో మేట పేరకుండా శ్రద్ధ తీసుకోవాలి. వంద యేండ్ల ఆయుర్దాయం గల ప్రాజెక్టులకు 50 ఏళ్లకే ఆయుర్దాయం నిండి పోతున్నది."

"ఇక విద్యుచ్ఛక్తి, వెనుక హనుమంతుడు మూరు యోజనాల వారధి లంఘించాడు. మన భగీరథుడు శ్రీ సుబ్బారెడ్డి నూరు ఫర్లాంగులు దూకుతున్నారు. ఇక్కడ ఒక వూరుకు దీపాలు ఇస్తారు. మళ్లీ నలభై మైళ్ల దూరం పోతారు. నా నియోజక వర్గంలో ఒక్క గ్రామానికీ దీపం లేదు.

సభాపతి: "ఒక్కగ్రామానికీలేదా? తాలూకా కేంద్రంలోనైనా?"

శ్రీ రామగోపాలరెడ్డి:"లేదు. కోత తీర్మానం కూడా పంపాను. పాత రోడ్లు బాగు పడడం లేదు. కొత్త రస్తాలు సరిగా వేయడం లేదు. ఆదిలాబాద్‌నుంచి కరీంనగర్ వరకు మూడు చోట్ల ప్రక్క దారులు వేశారు. రెండేళ్లనుంచి రస్తా బాగుచేస్తూనే ఉన్నారు. నాలుగు వంతెనలు కట్టటానికి మహా అయితే రెండు మాసాలకన్నా పెచ్చు ఎందుకు? మంత్రులు వైతే పెద్దకార్లు. మాని చిన్నవి. కార్లు దెబ్బ తింటాయి. మంత్రుల కార్లు ప్రభుత్వ ద్రవ్యంతో మరమ్మత్తు అవుతాయి. రస్తాల ప్రక్కన ఉన్నచెట్లు కొట్టి వెయ్యడం తప్ప కొత్త చెట్లు ఉన్నయ్యా? ఒక మనిషి చేస్తే ముగ్గురు పిల్లలు పుడుతున్నారు. మరి ఒక్క చెట్టు కొడితే మూడు చెట్లు పడేట్లు చూడాలి."

కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర ఫలితం

రాష్ట్రపతిపాలనకోసంగింపుపై కె ఎం. జారి విమర్శ

కొట్టాయం, మార్చి 24—భారతజాతీయ కాంగ్రెస్ కుట్ర ఫలితంగానే కేరళలో తిరిగి రాష్ట్ర పతిపాలన విధించబడినదని కేరళ తిరుగుబాటు కాంగ్రె

వియత్నాంకు స్వచ్ఛంద సేవకులు చైనా వలంటీర్లు

గెరిల్లా దళాలు కోరితే పంపడానికి సిద్ధంగా వున్నట్టు 'పీపుల్స్ డెయిలీ' ప్రకటన

పెకింగ్, మార్చి 25: వియత్ కాంగ్ గెరిల్లాదళాలు కోరిన పక్షంలో దక్షిణ వియత్నాంలో పోరాటానికి వలంటీర్లను పంపడానికి చైనా నేడు మొదటిసారిగా హామీ ఇచ్చింది.

అమెరికన్ సేనలు వియత్నాం విడిచి వెళ్లేవరకు తమ పోరాటాన్ని విస్తృతం చేయాలన్న తమ నిశ్చయాన్ని వ్యక్తంచేస్తూ దక్షిణ వియత్నాం జాతీయ విమోచనదళం ఈ వారంలో చేసిన ప్రకటనపై కమ్యూనిస్టు పత్రిక "పీపుల్స్ డెయిలీ" తన సంపాదకీయంలో వ్యాఖ్యానిస్తూ ఈ హామీని ఇచ్చింది.

నిర్భయంగా పోరాడుతున్న దక్షిణ వియత్నాం ప్రజలకు అవసరమైన సైనిక సహాయం, తదితర సహాయాన్ని పంచడంలో ప్రపంచ ప్రజలతో చైనా చేతులు కలపగలదని పీపుల్స్ డెయిలీ ప్రకటించింది.

అమెరికా దుర్మార్గపు దాడులను తరిమికొట్టడానికి దక్షిణ వియత్నాం ప్రజలు సాగించే పోరాటంలో తోడ్పడడానికి దక్షిణ వియత్నాం ప్రజలు ఎప్పుడు కోరితే అప్పుడు తన మనుషులను పంపడానికి చైనా సిద్ధంగా వున్నదని కూడా ఆ పత్రిక వ్రాసింది.

ప్రస్తుత వియత్నాం సంక్షోభంలో నిర్దిష్టంగా చైనా ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

దక్షిణ వియత్నాం ప్రజలకు తామే పూర్తి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు విమోచనదళం పేర్కొన్న విషయాన్ని గురించి ఈ పత్రిక ప్రస్తావిస్తూ, అమెరికన్ దళాలు వియత్నాంలో వుండగా సంప్రతింపులకు చైనా వ్యతిరేకతను పునరుదాటించింది.

దక్షిణ వియత్నాం ప్రజలు సాగించే వీరోచిత పోరాటాన్ని సమర్థించే బాధ్యత సోషలిస్టు దేశాల ప్రజలపైన, ప్రపంచంలోని అన్ని శాంతికాముక దేశాల ప్రజలపైనా కలదని ఈ పత్రిక పేర్కొన్నది.

దక్షిణ వియత్నాంలో అమెరికాచే బాష్పవాయువు ప్రయోగాన్ని పీపుల్స్ డెయిలీ ఖండించింది.

ఆక్రాయ్ రద్దు

(1వ పేజీ తరువాయి)

ఆదేశాలను భాయపరుస్తూ హైకోర్టు తీర్పును అనుసరించి ఆక్రాయ్ విధింపుకు లోను అయ్యే వస్తువుల జాబితాను ప్రకటించారు.

"పై వివరాలవల్ల ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఆక్రాయ్‌ను రద్దుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయం ప్రకటితమైన పిదప హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టపు 'హెచ్' షెడ్యూల్‌లో చేర్చిన ఏ వస్తువుల పైనా ఆక్రాయ్ విధించటం లేదని స్పష్టమవుతున్నది. అయితే హైకోర్టు నిర్ణయానుసారం 'హెచ్' షెడ్యూల్‌లోని వివిధ భాగాల సక్రమ అన్వయం మూలంగా ఆ షెడ్యూలు వర్తించే కొన్ని వస్తువులపై ఆక్రాయ్ వసూలు చేయబడుతున్నది.

"ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆక్రాయ్ వసూలును విరమించవలసినదని తెలంగాణ ప్రాంతంలోగల మునిసిపల్ కమిటీలను ప్రభుత్వం ఆదేశించింది. త్వరలోనే హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విషయంలో యీ విషయంపై ఆదేశాలు జారీచేయబడగలవు."

మాస్కో, మార్చి 25: రష్యా ఉపవిదేశాంగ మంత్రిగా వున్న శ్రీ వలెరియన్ జోరిన్‌ను ఫ్రాన్స్‌లో రష్యా రాయబారిగా నియమించినట్లు లాంఛనంగా నిన్న రష్యా ప్రకటించింది.

సమితి ప్రాంతంలోనే జీపుల వాడకం

ఉత్తర్వులు జారీచేసినట్లు మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: పంచాయతీ రాజ్ మంత్రి డా. లక్ష్మీనరసయ్య నేడు రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతూ, పంచాయతీ సమితులకు చెందిన జీపులు ఆ యా సమితుల ప్రాంతంలోనే వాడవలసిందిగా అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు యివ్వటం జరిగిందని చెప్పారు.

ఏ సమితికి చెందిన జీపులు ఆ సమితి కార్యక్రమాలకొరకే వాడాలనీ ప్రతి సమితిలో నెలకు 200 లీటర్ల పెట్రోలుకంటే ఎక్కువ వాడరాదని కూడ ఆదేశాలు యివ్వటం జరిగిందని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. వెంకటస్వామి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ పాతవీపులు పాడయిపోతే బాగుచేసేందుకు అయ్యే ఖర్చు కొత్త జీపుల ఖరీదుకంటే కూడ మించిపోతున్నదని అన్నారు. రాష్ట్రానికి జీపుల కోటా పరిమితం చేయటం చేతనూ, రక్షణ అవసరాల దృష్ట్యా కొనూ పాతజీపులను బాగచేయించేందుకయ్యే ఖర్చు తప్పనిసరి అని మంత్రి తెలియజేశారు.

పాడయిపోయిన జీపులను బాగుచేయించేందుకు అనుసరించబడే విధానం గురించి చెబుతూ శ్రీ లక్ష్మీనరసయ్య ఆంధ్రప్రాంతంలోని సమాజాభివృద్ధి అధికారులు యీ జీపులు బాగుచేసేందుకు అవసరమయ్యే ఖర్చు అంచనాలను మొదట విజయవాడలోని ప్రాంతీయ రవాణాశాఖాధికారిచే ఆమోదింప చేయించుకోవాలనీ, తెలంగాణాలో అయితే మెకానికల్ సూపర్‌వైజర్‌చే ఆమోదింప చేయించుకోవాలనీ, అటుతరువాతనే ఆ జీపులను బాగుచేయటం కోసం ప్రభుత్వం ఆమోదించిన వర్క్‌షాపులకు యివ్వాలని చెప్పారు. వర్క్‌షాపులకు డబ్బు చెల్లించేటప్పుడుకూడ ఆ యా అధికారులు బిల్లులను క్షుణ్ణంగా పరిశీలిస్తారనీ తెలియజేశారు.

రాష్ట్రంలో పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్తు

ఆర్థిక మంత్రి చెన్నారెడ్డి ఆశాభావం: గుంటూరు పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 25— "ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఒక పారిశ్రామిక ఎడారిగా ఉన్నా త్వరలో ఏ యితర రాష్ట్రము చెందనంత పారిశ్రామిక అభివృద్ధి సాధించగలుగుతుంది" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పారిశ్రామికశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈసాయంకాలం యిక్కడ శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియం గ్రౌండ్సులో పారిశ్రామిక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారపరమైన ఆర్థిక వ్యవస్థ మీదనే పారిశ్రామిక సౌధం నిర్మించటానికి ఎక్కువ అవకాశం ఉంది అని ఆయన వివరించారు.

ప్రజలలో పారిశ్రామిక వాతావరణం వ్యాపించటానికి యిటువంటి పరిశ్రమలు ఉపకరిస్తాయన్నారు. అంతే కాక విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న దానికి ఒక ప్రయోగశాలగా కూడ ఉపయోగ పడుటకు వీలుగా ఆకర్షణీయంగా ప్రదర్శనాలు ఏర్పాటు చేయటం అవసరమన్నారు. దేశంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక ప్రదర్శనలన్ని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన కమిటీవారిని నిబంధనలను ఆమోదించారు. ఆ ప్రదర్శనాల ద్వారా సేకరించిన డబ్బును కేంద్ర కమిటీకి కాక ఆయా ప్రాంతాలలోనే వివిధ ప్రజా సౌకర్యాల ఏర్పాటు చేయటానికి వినియోగించాలన్నారు. ఈ విధంగా హైదరాబాద్‌లో స్త్రీల కొక కళాశాల, స్త్రీల పాలిటెక్నిక్ స్థాపించగలిగారని ఇంకా ఎన్నో స్థాపించటానికి అవకాశం ఉందని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాలలో పెద్ద చిన్న పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను పరిశీలించి ప్రభుత్వంతో చర్చించటానికి పారిశ్రామిక అభిలాషులను ఆహ్వానించాము.

దేశంలో పారిశ్రామిక ఆసక్తి ఎక్కువైందని ఒక విప్లవాత్మకయుగం ప్రారంభం కానున్నదని ఈ పారిశ్రామిక పురోగతి సాధనకు కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడ విదేశీ మారకం మీద, ముడి పదార్థాల పంపిణీ మీద అధికారం కావాలని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వంతో వాదిస్తున్నాయన్నారు. విదేశాలనుంచి ముడి పదార్థాలు దిగుమతి చేసుకొని పరిశ్రమలు స్థాపించుకోవటం ఏమైనా ఆయా ప్రాంతాలలో దొరికే ముడి పదార్థాలతో పరిశ్రమలు స్థాపించే విషయం తీవ్రంగా ఆలోచించాలి అని కోరారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ముడి పదార్థాలు ఉన్నవని అందుచేత పరిశ్రమాభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారపరమైన పరిశ్రమాభివృద్ధి జరగటానికి ఎంతో అవకాశం ఉందన్నారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ వేబ్రోలు హనుమయ్య స్వాగతం పలుకుతూ యుగోస్లేవియా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబోయే 12 పరిశ్రమలలో కనీసం రెండైనా గుంటూరు జిల్లాలో స్థాపించాలని కోరారు.

మహమ్మద్ మూసా మంత్రిత్రి ప్రదర్శన కమిటీ తరఫున స్వాగతవాక్యం సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రసంగిస్తూ ఈ పరిశ్రమలయిపోయిన తరువాత శాశ్వత పద్ధతిలో ఒక విస్తృత కమిటీ ఏర్పాటు చేసి యింకా వైభవంగా ప్రదర్శనాలు ఏర్పాటు చేయాలిఅనిపిస్తుంది చేశారు.

ప్రాంతీయ జాయింటు డైరెక్టరు శ్రీ ఆస్థానా ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో 250 ఇండస్ట్రియల్ ఎస్టేటు యూనిట్లు పని చేస్తున్నాయని, ప్రభుత్వం అనుమతించినవి. ఇంకా 400 యూనిట్లు ఉన్నాయని వీటన్నిటికి ముడి పదార్థాల సప్లయి ఒక సమస్యగా ఉందన్నారు.

వియత్నాంలో 'బాష్ప' వాయువు ప్రయోగం

లోక్‌సభలో అన్ని పక్షాల ఆందోళన

సంగతి సందర్భాలు కనుక్కోనిదే అభిప్రాయం చెప్పలేమని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి జవాబు

న్యూఢిల్లీ, మార్చి 25: దక్షిణ వియత్నాంలో అమెరికా బాష్పవాయువు ప్రయోగించటం పట్ల నేడు లోక్‌సభలో కొందరు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తంచేస్తూ, దీనిపై భారత్ తన అభిప్రాయం ప్రకటించాలని కోరారు.

బాష్పవాయువు వినియోగం మానవాళి కంతటికీ బాధాకరమైన విషయమని, అందుకు ఇది ప్రపంచ ప్రజలందరినీ చలించేసిందని వారు చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమాధానమిస్తూ, భారత్ ఈ విషయంలో అవసరమైన సమాచారాన్ని సేకరించి తర్వాత తన అభిప్రాయం వ్యక్తం చేయగల దన్నారు.

ఇప్పటికిప్పుడే తన అభిప్రాయం వ్యక్తం చేయజాలనని ఆయన చెప్పారు.

శ్రీ హేమ్‌బారువా (పి. ఎస్. పి.) మాట్లాడుతూ, మానవాళిపై ఈ ఆయుధం వినియోగాన్ని తాము సమర్థించలేదని అన్నారు.

మరొక పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయి మాట్లాడుతూ బాష్పవాయువు వినియోగంపట్ల దేశంలోని అన్నివర్గాలవారు స్థిక్తం చేస్తున్న ఆందోళనను పెల్లడించవలసిందిగా ప్రధానమంత్రిని కోరారు.

శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు), శ్రీ ఆర్. కె. ఖదిల్కర్ (కాంగ్రెస్) కూడా భారత్ ఈ విషయంలో తన అభిప్రాయం వ్యక్తం చేయాలని కోరారు.

సభాపతి అనుమతి ఇవ్వకపోయినా శ్రీమతి రేణుచక్రవర్తి ఈ విషయం ప్రస్తావిస్తూ విషవాయువు ప్రయోగం మానవాళికే హానికర మన్నారు.

వియత్నాంలో బాష్పవాయువు ప్రయోగం కామన్స్‌సభలోను, బ్రిటిష్ పార్లమెంటులోను కూడా ప్రస్తావించబడిందని, ఇది అమెరికాలో కూడా ఆందోళనకు దారితీసిందని ఆమె చెబుతూ, ప్రధాని ఈ విషయం పట్ల శ్రద్ధచూపకపోవటంపట్ల విచారం వ్యక్తం చేశారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, అణ్వస్త్ర ప్రయోగాల వంటి సమస్యలను సభలో ప్రస్తావించడం సంప్రదాయమని, భారత్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షురాలిగా వుండగా, ఆగ్నేయాసియాలోని ఒక దేశంలో విషవాయువు ప్రయోగింపబడిన సమస్యను గురించి సభలో తప్పక చర్చించవలసి వున్నదని అన్నారు.

ఈ సమస్యపై ఇప్పటికిప్పుడే చర్చించాలని తాను అనడం లేదని ఆయన అన్నారు.

ప్రొఫెసర్ జి. సి. శర్మ (కాంగ్రెస్) మాట్లాడుతూ, దక్షిణవియత్నాంలో ఏమి జరిగినా మనకు ఆందోళన కలిగిస్తుం దన్నారు.

దక్షిణ వియత్నాంలో బాష్పవాయువు ప్రయోగాన్ని గురించి చర్చించడానికి కొంత సమయం కేటాయించాలని ఆయన కోరారు.

వాకౌట్

(1వ పేజీ తరువాయి)

ప్రశ్న లడగడం, ధర్మసందేహాలను లేవదీయడం జరిగిందనీ దాని దృష్ట్యా అదే విషయంపై వాయిదా తీర్మానం ద్వారా చర్చకు యత్నించడం సభ నిబంధనలకు అనుగుణమా అని సభాపతి ప్రశ్నించారు.

శ్రీ మధు లిమాయె :— ఉచితానుచితాలను గురించి చర్చ జరగలేదు.

తన నిర్ణయాల సభ్యులకు సంతృప్తి కలిగించని పక్షంలో ఈ అంశాలన్నింటినీ ప్రతి రోజూ సభలో ఉదయమే ఏకరువు పెట్టడం మినహా తనకు మార్గాంతరం ఉండదని సభాపతి అన్నారు. సభాపతిని సమర్థిస్తున్నట్లు పలువురు కాంగ్రెస్ సభ్యులు లేచి నిలబడ్డారు.

శ్రీ బాగ్రి :—సభ అలా కోరితే మీరు చేయగలేరు ఉంటుంది.

శ్రీ బాగ్రి మాటలకు అభ్యంతరం తెలుపుతూ, సభాపతికి నిర్ణయాధికారాలున్నాయనీ, సభ్యులు ఆయన నిర్ణయాలను పాటించాలని శ్రీ రఘునా సింగ్ అన్నారు.

సభాపతి :— ఏదో ఒక ప్రత్యేక తరహాలో నేనా విచక్షణ అధికారాన్ని ఉపయోగించాలని ప్రతి ఒక్కరు కోరుతారు. అట్టి ప్రధాన విషయాలపై చర్చించేందుకు తగు పద్ధతిని రూపొందించాలని పి. యస్. పి. నాయకుడు శ్రీ ద్వివేదీ అన్నారు. తక్షణమే ఈ విషయంపై చర్చించేందుకు సభాపతి ఏదో ఏర్పాటు చేయాలనీ, ఆలస్యమైతే ప్రయోజనంలేదనీ ఆయన అన్నారు. శ్రీ యు. జి. రంగా శ్రీ ద్వివేదీ సూచనను సమర్థించారు.

ప్రజాస్వామ్యంలో హింసాకాండకు ఆస్కారం కల్పించడానికి ప్రధాని యత్నిస్తున్నారు అని శ్రీ లోహియా ప్రకటించారు. దానితో ఉభయ వర్గాల సభ్యులు ఒకరి నొకరు అరుచుకోవటంతో సభలో గందరగోళం జరిగింది.

హింసాకాండేచెలరేగేట్టు ఉంటే చర్చకు అనుమతించవచ్చుననే భావిస్తున్నానని సభాపతి అన్నారు.

"కాంగ్రెస్‌వారు దొంగలు" అని ప్రతిపక్ష సభ్యుడెవరో అన్నారని శ్రీ రఘునా సింగ్ అన్నారు. ఆ మాటలను ఉపసంహరించుకోవాలని శ్రీ శ్యామ్‌లాల్ సరాఫ్ అన్నారు.

తనకు రెండే మార్గాలున్నాయనీ, తన అనుమతి లేకుండా మాట్లాడు మాటలు రికార్డులో కెక్కకుండా చేయడమో లేక, అట్టి వారిని పట్టించుకోకపోవడమో చేయవలసి ఉంటుందని సభాపతి అన్నారు.

సభాపతిని ధిక్కరించేవారిపై కఠిన చర్యలు గైకొనాలని శ్రీ వి. పి. శుక్లా సూచించారు.

అంతటసభనుండి కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నిష్క్రమణ జరిపారు.

భువనేశ్వర్‌లో కేంద్ర న్యాయమంత్రికి స్థలం?

లోక్‌సభలో సేన్ ఖండన

న్యూఢిల్లీ, మార్చి 25: కేంద్ర మంత్రి వర్గ ఉపసంఘం ఒరిస్సా వ్యవహారాలు విచారించే రోజులలో, ఆ ఉపసంఘంలో సభ్యుడైన తనకు ఒరిస్సా ప్రభుత్వం భువనేశ్వర్‌లో యిళ్ళ స్థలం ఒకదానిని కేటాయించినమాట నిజం కాదని కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ అశోక్‌సేన్ నేడు లోక్‌సభలో అన్నారు.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం లోక్‌సభలో చర్చించినప్పుడు గతంలో యీ విషయాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెమాదాజీ ప్రస్తావించారు. నేడు లోక్‌సభలో తిరిగి ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ యీ విషయం ప్రస్తావిస్తూ శ్రీ సేన్‌కు ఒరిస్సా ప్రభుత్వం యింటిస్థలం కేటాయించినట్లు జారీచేయబడిన ఉత్తర్వు నకలు తనవద్ద గలదని అన్నారు.

శ్రీ సేన్ ప్రసంగిస్తూ తానెన్నడు భువనేశ్వర్‌లో యిళ్ళస్థలం కొరకు దరఖాస్తు పెట్టి వుండలేదనీ, తనకు అటువంటి స్థలం కేటాయించటం జరుగలేదనీ అన్నారు.

తమ సోదరుడు శ్రీ సుకుమార్ సేన్ దండకారణ్య అభివృద్ధి సంస్థకు అధ్యక్షుడుగా వున్నప్పుడు భువనేశ్వర్‌లోని గృహనిర్మాణ సహకార సంస్థలో సభ్యులుగా వుండేవారనీ, అప్పుడు ప్రభుత్వ భవనానికి ఎదురుగావున్న 13 నెంబరు స్థలం అయనకు కేటాయించటం జరిగిందనీ, దానిని స్వాధీనపర్చుకొనకముందే ఆయన స్వర్గస్థులయ్యారనీ న్యాయశాఖ మంత్రి అన్నారు.

తమ సోదరుని విషయం ప్రస్తావించేటప్పుడు ఆయన గొంతు బొంగురుపోయింది.

నోవాస్కోటియా, మార్చి 24: రాయల్ కెనేడియన్ విమానదళ విమానం ప్యూర్టో రికోకి ఎడంగా సముద్రంలో కూలిపోయినందువల్ల అందులోని 16 మంది మృతులైనారని భావింపబడుతున్నది.

జూద నిరోధక చట్టం సవరణకు యోచన

శాసనసభలో మంత్రి వెలడి: విజయవాడకు, గుంటూరుకు సంఘవ్యతిరేకశక్తుల అడ్డు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 25;

బిజినెస్ అయిన క్లబ్బులపై మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరిపే విషయాన్ని 'మద్రాసు జూద నిరోధక చట్టాన్ని' సవరించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అంతరంగిక శాఖామంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

విజయవాడ, గుంటూరు పట్టణాలలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలు పూర్తిగా అణచివేయడానికి వచ్చాయని ఆయన ప్రకటించారు.

శ్రీ ఎం. పిచ్చయ్య అడిగిన ప్రశ్నకు శ్రీ అలీఖాన్ సమాధానమిస్తూ, జూదాన్ని, వ్యభిచారితనాన్ని నిరోధించడానికి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను సమర్థవంతమైన చర్యలను తీసుకోనున్నదని చెప్పారు.

పోలీసులు ఒక్క విజయవాడ పట్టణంలోనే జూద గృహాలపై 98 దాడులు జరిపారని, రిజిస్టరుకాని క్లబ్బులన్ని ప్రస్తుతం మూసివేయబడినవని, పట్టణంలోని వ్యభిచార గృహాలపై కూడా పోలీసులు 147 దాడులు జరిపారని ఆయన తెలిపారు.

గుంటూరు పట్టణంలో జూద గృహాలపై 122 దాడులు, వ్యభిచార గృహాలపైన 1036 దాడులు జరిగాయని ఆయన చెప్పారు.

రెండు పట్టణాలలోను సంఘ వ్యతిరేక కార్యకలాపాలు పూర్తిగా అణచివేశామని ఆయన వివరించారు.

పెక్కు అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, రిజిస్టర్ అయిన క్లబ్బులలో కూడా జూదం జరుగుతున్న విషయాన్ని నిరాకరించారు. అయినా వాటిపై కూడా ఒక కన్ను వేసి ఉంచవలసిందిగా పోలీసులకు ఆదేశించడం జరిగినదని ఆయన చెప్పారు.

శ్రీ శ్రీకృష్ణ మాట్లాడుతూ శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్లబ్బులకు లైసెన్సు ఇచ్చే సమస్యను పునః పరిశీలించగలమని హామీ నిచ్చారని, రిజిస్టర్ క్లబ్బులు కూడా జూద గృహాలుగా మారిన దృష్ట్యా ఈ విషయాన్ని మంత్రి తీవ్రంగా పరిశీలించ గలరా అని అడిగారు.

ఆంతరంగిక శాఖా మంత్రి— విజయవాడ, గుంటూరులలో క్లబ్బులకు కొత్తగా లైసెన్సులను ఇవ్వడాన్ని ప్రభుత్వం నిలిపివేసింది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ: కర్నూలు జిల్లాలో జూద గృహాలను నడపడంలో పోలీసులు సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్నారు.

మంత్రి— అలాంటి ప్రాంతాలలో కూడా దాడులు జరపవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

శ్రీ సిల్లలమర్రి వెంకటేశ్వర్లు— రిజిస్టర్ అయిన క్లబ్బులపై కూడా దాడి జరపవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేస్తుందా?

మంత్రి: నాకు తెలిసినంత వరకు రిజిస్టర్ అయిన క్లబ్బులలో జూదం లేదు.

శ్రీ రేబాల దశరథరామిరెడ్డి: క్లబ్బులకు లైసెన్సులను జారీ చేయడంపై ప్రభుత్వ ఆజమాయిషీ ఉన్నదా?

మంత్రి: క్లబ్బులు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దిగితే ప్రభుత్వం ఎల్లప్పుడూ అలాంటి వాటి లైసెన్సులను రద్దు చేస్తుంది.

శ్రీ వానిలాల: అధికారులందరూ కూడా జూదం పోల్గొంటారు. మరి ఇలాంటి విషయాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసే దెవరు?

మంత్రి: ఎవరైనా చేయవచ్చు. కాని చర్యను మాత్రం తీసుకొనేది పోలీసులే.

సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ సంతృప్తికరమైన సమాచారాన్ని అందజేయనందుకు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఆయనను మందలించారు.

అంతకు ముందు శ్రీ ఎం. లక్ష్మణ స్వామి ప్రశ్నకు శ్రీ అలీఖాన్ జవాబిస్తూ కృష్ణా జిల్లాలోని కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు గ్రామాలలో రిజిస్టర్ కాని క్లబ్బులు ఉన్నట్లు ప్రభుత్వానికి తెలియదని అన్నారు.

దానిపై సభాపతి మాట్లాడుతూ క్లబ్బులకు సంబంధించిన వ్యక్తుల దగ్గర నుంచి నేరుగా సమాచారాన్ని పొందడంలో అర్థంలేదని, ఈ విషయాన్ని మంత్రి దృష్టిలో ఉంచుకొనాలని చెప్పారు.

సంచార న్యాయస్థానాల ఏర్పాటుకై ప్రతిపాదన

ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వెలడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: సంచార న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆలోచనలో నున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ ఎస్. వేమయ్యకు నేడు శాసనసభలో జవాబు చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో సబ్‌మాజిస్ట్రేటు ఉద్యోగాలను రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? అన్న ప్రశ్నకు మంత్రి లేదు అని జవాబు చెప్పారు.

పంచాయతీరాజ మంత్రి శ్రీ ఎమ్. ఎస్ లక్ష్మీనరసయ్య శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానంచెబుతూ గ్రామీణ ప్రాంతాలకు జీవనవ్యయ ప్రమాణసూచీలను తయారు చేయలేదని, కొన్ని గ్రామాలకు గ్రామీణ ధరల సూచి సంఖ్యలను మాత్రం తయారు చేయడం జరిగిందని వెల్లడి చేశారు. ఆ గ్రామాలు ఇవి:

తేలంగి (శ్రీకాకుళం) అడివివరం (విశాఖపట్నం) అలమూరు (వ. గోదావరి) మూఢవరం (కర్నూలు) వీటిని 1935—36 లోనే ధరల సూచికల నిమిత్తం నిర్ణయించారు. 1963—64 సంవత్సరంలో మరో ఆరు గ్రామాలు, చేమూరు (గుంటూరు) ఒంటిమిట్ట (కడప), అచ్చంపేట (మహబూబ్ నగర్) అత్మకూర్ (వరంగల్) ఫకీరూర్ (నిజామాబాద్) అసిఫాబాద్ (ఆదిలాబాదు) గ్రామాలను కూడా ఇందుకు ఎన్నుకున్నారు.

గ్రామోద్యోగులు ఈ ధనాలను సేకరించగా, వారిపర్యవేక్షణలో తాలూకా గణాంక శాఖోద్యోగులు, వారిపైన జిల్లాగణాంక శాఖోద్యోగులు వీటిని పరిశీలించి ధరల సూచి నిర్ణయిస్తారు.

టి. టి. కె. ప్రకటన

(1వ పేజీ తరువాయి)

100 రూపాయల మొత్తం గడువు పరిసమాప్తికి 180కి పెరుగుతుంది.

దాని వ్యక్తిగతంగా 25 వేల రూపాయలు, ఉమ్మడిగా అయితే 50 వేల రూపాయలు పరిసితి వరకు ఈ పత్రాలను సేకరించ వచ్చు.

రెండు సంవత్సరాల ప్రాథమిక గడువు అనంతరం వాటిని లొక్కంగా మార్చుకోవచ్చు. అయితే వాటిపై ఆదాయం క్రమంగా పెరుగుతుంది. జాతీయ రక్షణ పత్రాల వలెనే వాటిని కూడా బదిలీ చేయడం, తాకట్టు పెట్టడం వంటి లావాదేవీలకు ఉపయోగించవచ్చు.

వచ్చే నెల నుండి తపాలా కార్యాలయంలోని సేవింగ్ ఖాతాలపై వచ్చు మినహాయింపుతో నాలుగు శాతం వడ్డీని పొందవచ్చు.

ప్రస్తుతపు, పూర్వపు ప్రభుత్వాలు రూపొందించిన పొదుపు విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టుగా ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులూ చేసిన విమర్శను ఆయన నిరాకరించారు.

బడ్జెట్‌పై చర్చలో వచ్చే విమర్శలకు సమాధానం చెప్పుటమనభారం ఆ యేటి కాయేడు హెచ్చుతున్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు. తన దృక్పథం సంగీత సరంగా ఉన్నదని శ్రీ కృష్ణమీనన్ తనను విమర్శించిన విషయాలు ఆయన పేర్కొన్నారు.

శ్రీ కృష్ణమీనన్: ఆయన సంగీత ప్రియుడని మాత్రమే నేను అన్నాను.

తాను సంగీత ప్రియుడు మాత్రమే కాక తనకు సంగీత పరిజ్ఞానం ఉన్నదనీ, సంగీతం పాశ్చాత్య, భారతీయ సంగీతం అని రెండు రకాలుగా ఉంటుందని ఆర్థిక మంత్రి అన్నారు.

శ్రీయుతులు శ్రీ కృష్ణమీనన్, పసాసి తిరుపురి దృక్పథాలు ఆచార యోగ్యం కానివే అని ఆయన అన్నారు.



హై క్రాస్ లగ్ — సరికొత్త మరియు విశిష్టమైన టయర్లు

ఈ కొత్త ప్రీమియమ్ టయరు మన దేశపు రహదారులమీద ఇకలో రకమైన సర్వీసును యిచ్చేలా డిజైనుచేయబడినది. దీనికి యీ క్రింది విశేషాంశములు కలవు: సైకిల్—అభివృద్ధిచేయబడిన నైలాన్ కార్డ్ ■ ఎక్కువ మైలేజీ ■ హెచ్చు తగ్గులులేని అరుగుదల మరియు వేడెక్కకుండా నడుస్తుంది ■ హెచ్చు లాగేశక్తి ■ ఎక్కువ రీడ్రెడ్స్ పూర్తి వివరములకు మీ దగ్గరలోనున్న సియెట్ డీలరును నేడే సంప్రదించండి

CEAT
QUALITY IS OUR MOST VITAL PRODUCT
సియెట్ టైర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

విజయవాడలో దోమల నిర్మూలన

మలేరియాశాఖ అప్పగించాలని పురపాలక సంఘం నిర్ణయం

విజయవాడ, మార్చి 25: విజయవాడ పట్టణంలో దోమల నివారణ కృషిని, జాతీయ మలేరియా నివారణ కార్యక్రమం విభాగం వారికి అప్పగించేందుకు, ఏటా అందుకు అయ్యే వ్యయాన్ని భరించేందుకు నేడు జరిగిన పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో నిశ్చయించారు. మునిసిపాలిటీలో ప్రస్తుతం ఉన్న మలేరియా సిబ్బందిని, మరి కొన్ని ఉద్యోగాలను మలేరియా నివారణ కార్యక్రమ విభాగంలో చేర్చేందుకు నిర్ణయించారు.

సమావేశానికి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు.

దోమల నివారణ చర్యలు గురించి జరిగిన చర్చలో డాక్టర్ మంత్రవాది విశ్వపతిరావు పాల్గొంటూ పురపాలక సంఘంలోని మలేరియా శాఖ సంతృప్తికరంగా పని చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమ విభాగం వారికి అప్పగ

గంటల పంచాంగం

శ్రీ క్రోధినామ సం. ఫాల్గుణ బ. నవమి 1965 సం. మార్చి 26 శుక్రవారం శుక్ర॥ : పని : రా. 10—8; పూ. షా: ప 2—32; వర్జ్యం: రా. 11—19 మొదలు 1—5 వరకు

1965 సం. మార్చి 27 శనివారం శని॥ దశమి : రా. 12—0; ఉ. షా: సా. 4—56; వర్జ్యం: రా. 9—18 మొదలు 11—3 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం. ఫాల్గుణ బ. నవమి
శుక్రవారం

కేరళలో తిరిగి రాష్ట్రపతి పాలన

—:o:—

కేరళలో తిరిగి రాష్ట్రపతి పాలన ఏర్పడింది. కొత్తగా ఎన్నికైన శాసనసభను రద్దు చేశారు. అంతకన్నా అక్కడి మార్గం లేదు. కేరళలో ఏ పార్టీకీ తనకై తాను మంత్రి వర్గాన్ని ఏర్పరచగల సంఖ్యా బలం లభించలేదు. ఇటువంటి పరిస్థితిలో ఎక్కువ స్థానాలను సంపాదించిన పార్టీ చేత-ఇక్కడ అది అతివాద కమ్యూనిస్టుపార్టీ – ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించి ఆ పిమ్మట శాసన సభ ఆ పార్టీపట్ల విశ్వాసాన్ని ప్రకటించవచ్చును శాసన సభను రద్దుచేసి అన్నదు రాష్ట్రపతి పాలనను విధిస్తే బాగా వుంటే దని వాదించేవారు కొందరు వుండకపోరు. కాని రాష్ట్ర గవర్నరు నిష్పేక్షకనుబట్టి అతివాద కమ్యూనిస్టు పార్టికి ఎంతమంది ఇతరులను కలుపుకున్నప్పటికీ 61 మంది కంటే ఎక్కువ మద్దత్తు ఇచ్చేవారు కనిపించ లేదు. వీరిలో సంయుక్త సోషలిస్టుపార్టీ కైఖరి ఏమిటో ఇంకా నిర్ధారణ లేదు. ఒక వేళ తేలిందే అనుకున్నప్పటికీ అతివాదులకు 61 మంది కంటే ఎక్కువ బలం లభించడం లేదు. 133 మంది సభ్యులు గల శాసనసభలో 61 మంది ఏవిధంగా మూసినా మెజారిటీ కాదు ఆ పార్టీకి మంత్రివర్గాన్ని నిర్మించగల తాహతు ఏర్పడదు. కాబట్టి శాసన సభను సమావేశ పరచడం మొదలైన తతంగ మంతా అనవసరమనే పిస్తుంది

అధికార పార్టీలలో ప్రభావశాలి భారతి జాతీయ కాంగ్రెసు ప్రబలంగా మాత్రమే వుండాలని నిశ్చయించుకున్నది అతివాద కమ్యూనిస్టులు కాని ఇతర పార్టీలనేవి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనీయవచ్చునే దా అంటే మంత్రివర్గాన్ని నిర్మించగల సంఖ్యాబలం అయా పార్టీలలో చెదరి వున్నదనే చెప్పవలసి వస్తుంది. ఇతరపార్టీలను కలుపుకున్నా గానీ రాలేదు. ఇందులో అతివాద కమ్యూనిస్టులతో చేతులు కలపడం ఇష్టంలేని పార్టీలుకూడా వున్నాయి. ఇన్ని రకాలుగా ఎవరి చేతి కేరళలో రాష్ట్రపతి పరిపాలన తప్ప గత్యంతరం లేక పోయింది.

ఇప్పుడు ఈ విధంగా రాష్ట్రపతి పాలన ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధమని కొందరు వాదిస్తున్నారు అది ఏ విధంగా రాజ్యాంగ విరుద్ధమో స్పష్టంగా అర్థం కావటంలేదు. రాజ్యాంగ ధర్మం విఫలమైనప్పుడు రాష్ట్రపతి పరిపాలన విధించాలని భారతి రాజ్యాంగం విశదంగా పేర్కొంటున్నది కేరళ విషయంలో ఇప్పుడు అదే పని జరిగింది ఈ విధంగా రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటు చెయ్యడం గాకి కేరళలో మార్గాంతరం ఏమైనా వున్నదా? స్విస్ పద్ధతిని అనుసరించడం మొదలైన సూచనలు కొన్ని ఈ సందర్భంలో వచ్చినట్లు కనిపిస్తుంది. కనీసం రాజ్యాంగం స్విస్ పద్ధతి పరిపాలన విధానాన్ని ఎక్కడా నిర్దేశించ లేదు ఈ విధంగా శాస్త్ర విషయంగా ఎంతైనా సిద్ధాంత రాద్ధాంతాలను లేవదీయవచ్చు అంటినట్ల ప్రయోజన మేమీ ఉండదు. ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగి ఏపార్టీకగాని, లేక కొన్ని పార్టీలు కలిసినా గాని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని నిస్సహాయ స్థితి ఏర్పడినప్పుడు రాజ్యాంగంలోని 356 సూత్రాన్ని ఆశ్రయించడం కంటే వేరే మార్గం కనుపించదు. అందుచేత కేరళ చేసిన నిర్ణయం రాజ్యాంగ విహితమే గాక వివేకంతోను విజ్ఞతతోను కూడినది కూడా అవుతున్నది.

—:o:—

1661 - 62 లో విద్యుచ్ఛక్తి నష్టం

23 55 శాతం ఉన్నట్టు మంత్రి శ్రీ ఎ. సి. ఒప్పుకోలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 23: 1961—62 సంవత్సరంలో రాష్ట్రంలో 23.55 శాతం విద్యుచ్ఛక్తిలో నష్టం కలిగిందనీ, అదే సంవత్సరం మహారాష్ట్రలో 11.60 శాతం, మైసూరులో 13.70 శాతం నష్టం కలిగిందనీ, రాష్ట్ర పి. డబ్ల్యు. డి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో అంగీకరించారు.

అతి పెడవైన సరఫరా లైన్లు, అల్పాధికంగావున్న సబ్—ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఈ నష్టానికి కారణమని అయన శ్రీ డి. సీతారామయ్య ప్రభృతుల ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 220 కిలోవాట్ల గ్రిడ్, ఆ తాలూకు సరఫరా స్టేషన్లు పని ప్రారంభించగానే ఈ నష్టం చాలా భాగం పూడవచ్చునని ఆయన చెప్పారు. అందుచేత ఈ నష్టాన్ని పూడ్చేందుకు పద్ధతులు సూచించటానికి ప్రతిబంధ సంఘం ను నియమించాలనే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం దగ్గర లేదన్నారు.

1963—64 సంవత్సరాల విద్యుచ్ఛక్తి దొంగవాడకం కేసులు 434 వరకూ కనుక్కొబడి నాయనీ, దోషులకు చట్ట ప్రకారం జుర్మానాలు విధించారనీ, ఆయన శ్రీ వి. కె. ఆదినారాయణ ప్రభృతుల ప్రశ్నకుసమాధానంగా చెప్పారు. జరిమానాలవల్ల రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు 47,496 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. దొంగవాడకం వల్ల 0.012 శాతం విద్యుచ్ఛక్తి నష్టం కలుగుతున్నదన్నారు.

పెద్ద పరిశ్రమికులు దొంగ తనంగా విద్యుచ్ఛక్తి వాడుతున్నట్లు తమ దగ్గర సమాచారమేమీ లేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. వి. నరసింగరావు ప్రయాణ భత్యం క్రింద 1962—'63 లో 1,003 రూపాయలు, 1963—64 లో 12,265 రూపాయలు ఖర్చు చేశారని శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

పురపాలక సంఘాల అధ్యక్షులతో నడిచే సర్కిల్ స్టేషన్లను రాష్ట్రంలో లేవనీ, కొన్ని సర్కిల్ స్టేషన్లను పురపాలక సంఘాలు అప్పగించే విషయం ఆలోచనలో ఉన్నదనీ శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

2.11 లక్షలు ఖర్చు కాగల సెల్కూరు జిల్లాలోని కనిగిరి సబ్—స్టేషన్ నిర్మాణ కార్యక్రమం ఈ ఆర్థిక సంవత్సరంలో నే ప్రారంభించ బడుతుందని శ్రీ కె. గురుస్వామి శెట్టి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కొత్తగూడెంలో విద్యుచ్ఛక్తి సరఫరా ప్రభుత్వమే తీసుకుంటుందని, కాలిఫోర్నియా పేసిఫిక్ సిమెంటు వారు బజారు ప్రాంతంలోని సరఫరాలో కొంత భాగం మాత్రమే అప్పగించ మనికి అంగీకరించారనీ అయన చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం నిర్మాణానికి కొందరు విదేశ నిపుణులు సలహాదారులుగా నియమించబడ్డారని వారు మన ఇంజనీర్లకు శిక్షణ ఇస్తున్నారనీ మంత్రి చెప్పారు. థర్మల్ కేంద్రం నిర్మాణంలో రెండు దశల్లోను సలహాదారులకు 51 లక్షలు రూపాయలు చెల్లింపబడుతూ వున్నారు.

ఆంగ్ల సాహిత్యరంగంలో ఎలియట్ యుగం

టి. ఎస్. ఎలియట్ మరణంతో 1917లో 'ది లవ్ సాంగ్ ఆఫ్ ఆల్‌ఫ్రెడ్ ప్రుఫ్రాక్' ప్రచురించినప్పటి నుంచీ ఆంగ్ల సాహిత్య రంగంలో ముఖ్యపాత్ర వహిస్తూ వచ్చిన వ్యక్తి నిష్క్రమించడమనబడు అతనికన్నా గొప్ప ఆధునిక కవులున్నారనుకునే వారు లేక పోలేదు— డబ్ల్యు. బి. (బాబ్) ఎలియట్‌ని మించిన కవి అని కొందరి అభిప్రాయం— కాని కవిత్వపు పరిధాషతో, 'సృష్టి కథ'లో సానుభూతిలేని ఈ శతాబ్దంలో, అతను సాధించినంత మరెవరూ సాధించలేదేమో! యీట్స్, సీజార్ వెర్స్ (ఇతని 'అనాజన్' ఎలియట్ అనుసరించాడు) వంటి కవులు తమ కాలాన్ని పీడించే సమస్యని రెండు విధాలుగా పరిష్కరించారు— ఆ సమస్యని నెట్టివేసటం మానివేశారు, లేదా కాల్పనికమయిన ప్రాచీన యుగాలని ఆశ్రయించే వారు. ఇటువంటి చుట్టుదార్లని వదిలి, మసి కొట్టుకు పోయిన, అనభిజాత్య గుణం ప్రధానం కల, మానసిక స్థైర్యంలేని సం॥ ఇరవయ్యవ శతాబ్దంలోనుంచే, కవిత్వాన్ని సృష్టించగలిగిన సామర్థ్యం ఒక్క ఎలియట్‌కే ఉండనారి. అనలు ఈ యుగంలో జన్మించడం అనేది ఇష్టం లేదేమో, అనే అనుమానం మనకి కలుగుతుంది.

ప్రుఫ్రాక్‌లో, ఆధునిక పరిస్థితులలో సర్దుకు పోయిన గుర్తులు కనిపిస్తాయి కాని తల ఒగ్గిన సూచనలు కనిపించవు. "పేషంట్ ఈథరయిస్డ్ అపాన్ ది టేబిల్", "సాడస్ట్ రిస్టరాంట్స్ విత్ ఆయిస్టర్ షెల్స్", "లోన్లీ మెన్ ఇన్ షర్ట్ స్లీవ్స్ లీనింగ్ అగ్రాట్ ఆఫ్ విండోస్" వంటి పద సమూహాలలో ఒక విధమయిన సంద్ర స్వరం వినిపిస్తుంది; దీనిలో ఆధునిక నగర జీవితం పట్ల ఎలియట్ నైఖరి కొంత బయట పడుతుంది. ఈ నైఖరి లాఫర్గ్, కోర్బయిరేల వంటి ఫ్రెంచి 'సింబలిస్ట్'ల ప్రభావం ఉండి ఉండవచ్చు. కాని ఈ సంచికలతో నిండిన స్వరూపం వెనుక 'ది ఓవర్ హెల్మింగ్ క్వెస్టన్' ఉంటుంది. సద్యం మొదట 'దాంతే' చరణం ఒకటి ఉంటుంది. అంటే, తన శైలిని, కుతూహలాన్నుంచుకోవ

సోషలిజంవైపు సత్వర పురోగమనం

గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యులసూచన

న్యూఢిల్లీ, మార్చి 25:

సోషలిజంవైపు సత్వరంగా పురోగమించాలని, గుప్త ధనం వెలికి తీయడానికి గట్టి చర్యలు తీసుకోవాలని నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ బడ్జెట్‌పై చర్చించిన సందర్భంలో సభ్యులు సూచించారు.

గుప్తధనం వెలికి తీయడానికి ఆర్థిక మంత్రి తమ శాఖ వైఖరిని దృఢంగా కొనసాగించాలని శ్రీ ఆర్. కె. ఖదల్కార్ చెప్పినట్టు తెలుస్తున్నది.

సంపన్నులు తమకు కల్పించిన మినహాయింపు సౌకర్యాలతో సంతృప్తిపడని పక్షంలో కరెన్సీని ఉపసంహరించడం అనివార్యం కాగలదని హెచ్చరించాలని ఆయన అన్నారు.

శ్రీ మోహన్ ధరియా మాట్లాడుతూ ఆర్థికమంత్రి తీసుకున్న చర్యలపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సోషలిజం సాధనకు తీవ్రచర్యలు తీసుకోవాలని కోరారు.

మరొక సభ్యుడు శ్రీ తులసీదాస్ యాదవ్ మాట్లాడుతూ నిన్న లోకసభలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వ్యక్తం చేసిన అభిప్రాయాలను బలపరుస్తూ, ప్రభుత్వం ఆర్థిక విధానం అనిశ్చితంగా వున్నదని చెప్పారు.

ప్రభుత్వం విధానంలో మార్పు రావాలని, మితిమీరిన ఆర్థిక వ్యవస్థ పోయి, సహకార, ప్రభుత్వ రంగాలకు స్థానం ఇవ్వాలని ఆయన కోరారు.

ఈ సభకు డాక్టర్ పారేకృష్ణ మెహతాబ్ అధ్యక్షత వహించారు.

చట్టా వ్యాపారాన్ని రద్దుచేయాలని శ్రీ ఖాదిల్కార్ సూచించారు.

ఈ పద్దతి స్టాక్ ఎక్స్ఛేంజిలకు మంచిదని ఆయన చెప్పారు.

ఆహారం ధరలను ఒకప్రక్క అదుపులో పెడుతూ, అవి మరీ కిందకి దిగిపోకుండా చూడాలని ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో ఆర్థికమంత్రి అవలంబించిన విధానం మంచిదని ఆయన అన్నారు.

శ్రీ జె. ఎన్. హాజ్రీక్ మాట్లాడుతూ విదేశీ మారక ద్రవ్యం కొరత నివారణకు, పెట్టుబడి వస్తువుల దిగుమతి కోసం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడంలో తప్పు లేదన్నారు.

కొత్త బడ్జెట్ ఉత్తమంగా వున్నట్టు శ్రీ అమృత్‌ప్రసాద్ టాండన్ చెప్పారు.

పండిట్ కె. సి. శర్మ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి బాగులేదన్నారు. బడా వ్యాపారస్థుల ప్రభావం తగ్గాలని ఆయన చెప్పారు.

గుప్తధనం చాల ప్రమాదకరమైనదని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ అనిశ్చిత ధోరణి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24

సూత్రాల విషయంలో రాజీపడకుండా తమ ముందున్న బృహత్తర లక్ష్యాన్ని కృతనిశ్చయంతో కొనసాగించవలసిందని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆయన మంత్రివర్గ సహచరులను శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ నేడు కోరారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు లోక్ సభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంలో మాట్లాడుతూ నూతన శుభోదయాన్ని తిలకించడానికి ఇదే మార్గమని అన్నారు.

ఈ గమనంలో పరిపూర్ణ విశ్వాసం, విశ్వాసంతో మీ వెనుక మేము ఉండగలమని ఆమె ప్రకటించారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లోక్ సభకు ఎన్నికయిన, తర్వాత మొట్టమొదటి సారిగా నేడు సభలో ప్రసంగించారు.

కేరళ నుంచి కాశ్మీర్ సమస్య వరకు, షేక్ అబ్దుల్లా నుంచి వియత్నాం సమస్య వరకూ అన్ని అత్యవసర విషయాలలోను ప్రభుత్వం అనిశ్చితంగా ఉండడం శోచనీయమని ఆమె అన్నారు.

వల్కనైజింగ్ అంటే అంత సులభమైనదికాదు.

టైర్‌సోల్స్

క్రొత్త ట్రెడ్‌ను మాత్రమే వల్కనైజ్ చేసేటందుకు అవసరమైనంత వేడిమిని అదుపులో పెట్టుటకు ప్రత్యేక సాధనాలను ఉపయోగించును. ఇది 'కేసింగ్'ను కాపాడుతుంది. ప్రతి టైరుకు మరికొన్ని ట్రెడ్లను పొందండి అది టైర్‌సోల్స్‌మీద మాత్రమే సాధ్యం.

స్టేన్‌టైర్

ఆండ్ రబ్బర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్

EP-ST-40



క్రితం మంగళవారంనాడు అమెరికా ప్రయోగించిన జెమిని అంతరిక్ష నౌకలో నియున్మండలంలోకి వెళ్ళి కక్ష్యలో భూ ప్రదక్షిణచేసి జయప్రదంగా దిగివచ్చిన వ్యోమగాములు శ్రీ జాన్ యంగ్ కర్నల్ గ్రిస్సంలు. ఇటీవల వీరిని అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ కలుసుకున్నారు

క్రీడారంగం

ట్రినిడాడ్ - ఆస్ట్రేలియా క్రికెట్ పోటీ డ్రా

పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, మార్చి 25: ట్రినిడాడ్— ఆస్ట్రేలియా మధ్య ఇక్కడ జరిగిన నాలుగు రోజుల క్రికెట్ పోటీ నిన్న డ్రాతో ముగిసింది.

ట్రినిడాడ్ జట్టులోని చార్లిన్‌డేవిస్ (51) కెస్‌రాబర్ట్స్‌ల (44) బ్యాటింగ్ ప్రావీణ్యంవల్ల ఈ పోటీ డ్రా అయింది.

ట్రినిడాడ్ జట్టు స్కోర్ ఒక దశలో నాలుగు వికెట్లకు 85 పరుగులు కాగా, ఆట ముగిసే సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.

రంజీ ట్రోఫీకి హైదరాబాద్ జట్టు

హైదరాబాద్, మార్చి 25: ఈ నెల 27 వ తేదీనుంచి ఇక్కడ ఫతే మైదాన్‌లో ఉత్తరప్రదేశ్ జట్టుకు హైదరాబాద్ జట్టుకు మధ్య జరిగే రంజీట్రోఫీ క్రికెట్ సెమిఫైనల్స్ నాలుగు రోజుల పోటీలో పాల్గొనే హైదరాబాద్ జట్టులో కొన్ని మార్పులు చేశారు.

ఈ జట్టులో కొత్తగా ఆల్‌రౌండర్ సబీర్ తైగ్‌స్పిన్నర్ కలీంఉల్లాహ్ చేర్చుకున్నారు.

జట్టులోని వారి పేర్లు ఇవి: ఎం. ఎల్. జయసింహా (కెప్టెన్)అబ్బాస్‌అలీబేగ్)జైదామ్, మహేంద్రకుమార్, హబీబ్‌అహ్మద్, మజర్ అలీబేగ్, వహీద్‌యార్‌ఖాన్, కలీంఉల్లాహ్, వెంకటేశ్, అబిద్‌అలీ, సబీర్.

12 వ ఆటగాడు: ఇస్రీకరుద్దీన్ రిజర్వ్: లలితమోహన్, జి. లక్ష్మణ్.

పూనాలో స్త్రీల హాకీ పోటీలు

పూనా, మార్చి 25: అఖిల భారత స్త్రీల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు అక్టోబర్ 11 నుంచి పూనాలో జరుగుతాయి.

జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలు మే నెలలో లక్నోలో జరగవచ్చు.

"కాంగ్రెసు ఇచ్చి-పుచ్చుకొనే స్థితికి దిగజారింది"

భారత్ సేవక్ సమాజ్ శిక్షణ శిబిరంలో మంత్రి చెన్నారెడ్డి ప్రసంగం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గొల్లపూడి, మార్చి 25: "నైతిక పునరుజ్జీవనమే భారత్ సేవక్ సమాజ్ శిక్షణ పొందుతున్నవారిలో ఒక గాంధి, ఒక నెహ్రూ ఆవిర్భవించాలని ఆశించారు. లోక కార్యకర్తలు శక్తివంతం కావాలి అన్నారు. కేరళ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ అతివాద కమ్యూనిస్టులకు అత్యధిక సంఖ్యాబలం వచ్చినట్లయితే వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం తప్పక వచ్చి ఉండేదని స్పష్టం చేశారు. ఇదివరకుకన్న కాంగ్రెసుకు—అది అసలు కాంగ్రెసుకు కాని, రెబెల్ కాంగ్రెసుకుకాని—యీసారి వోట్లు ఎక్కువ వచ్చాయన్నారు. స్వాతంత్ర్యం రాగానే ప్రజలందరికీ వోటింగు హక్కు యివ్వటంలో, ఏ ఒక్క వ్యక్తికో, లేక ఏ ఒక్క పార్టీకో గుత్తాధికారం అనేభావం కాక ప్రజలకు అధికారం హస్తగతం చేయటమని, ప్రజలు ఎవరిని ఎన్నుకుంటే వారికి అధికారం యివ్వటమే, అంతరార్థం అని విశదీకరించారు.

ప్రసంగాన్ని సమాప్తం చేస్తూ మనలో బలహీనత వచ్చిందని, అందుకు కారణం మనం ప్రజల దేశభక్తిని శంకించి వారు కాంగ్రెసుకు వోట్లు యిస్తారో లేదో అనే సందేహంతో వారిని నమ్మకపోవటమే నన్నారు. అందువల్ల భారత సేవక సమాజం బాధ్యత గొప్పది అన్నారు. ముందు తరాలవారు చెప్పుకొనదగిన పనిచేయాల్సింది యీ సమాజమేనని స్పష్టం చేశారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు వందనసమర్పణ చేశారు.

—:o:—

కేరళలో రాష్ట్రపతి పాలన కొనసాగింపు

లోక్‌సభలో విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 25: కేరళలో రాష్ట్రపతి పరిపాలనను విధిస్తున్నట్లు నిన్న దేశీయాంగమంత్రి నందా లోక్ సభలో చెప్పినప్పుడు ప్రతిపక్షాలవారు నిశితంగా విమర్శించారు. శ్రీ హిరేన్ ముఖర్జీ, దేశీయాంగ మంత్రి చాలా అసాధారణమైన పరిస్థితి కల్పించారని అన్నారు. పార్లమెంటు సమావేశమవుతూ వుండగా, పార్లమెంటుకు యీ విషయమై అభిప్రాయాలను చెప్పడానికి వీలు కలిగించకుండా, రాష్ట్రపతి యిలా చెయ్యరాదు. దేశ రాజకీయ వ్యవస్థ నాయన మార్చలేదు. రాష్ట్రపతి అధికారాలు ఎక్కువైపోతున్నాయి. వాటిని తగ్గించాలి అని ఆయన అన్నారు.

సభాపతి : పార్లమెంటు జరుగుతూ వుండగా రాష్ట్రపతి యిలా ప్రకటించకూడదని, రాజ్యాంగంలో ఎట్టి ఆంక్ష లేదు. అది 'ఆర్డినెన్స్' విషయంలోనే చెల్లుతుంది. దీనికెలాంటి అభ్యంతరం నాకు అగుపించడంలేదు. అది ఏమైనా నేను నా నెత్తిన పెట్టుకుని బాధ్యత వహించబోను. అది సుప్రీంకోర్టు పని. వ్యతిరేకత వుంటే అక్కడకు వెళ్లవచ్చును.

మధు లిమాయే : పార్లమెంటుకు యీ విషయంలో అభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం యివ్వలేదు.

డాంఢేకర్ (స్వతంత్ర, యు. పి.) రాజ్యాంగ బద్ధమా కాదా అన్నది కాదు ప్రశ్న. కేరళ గవర్నర్ కొత్త శాసనసభను సమావేశపరచకుండానే రద్దు చేశారు. అదీ అసలు రాజ్యాంగ విరుద్ధమైన సంగతి.

దేశీయాంగమంత్రి రాష్ట్రపతికి తప్పు సలహా యిచ్చారు. ఆ తర్వాత పార్లమెంటుకు ప్రకటించారు. ఇది వారి అక్రమ ప్రవర్తన. శాసనసభను సమావేశపరచకుండా ప్రభుత్వ ఏర్పాటు జరుగదని, నిర్ణయం తీసుకున్న గవర్నరూ, దేశీయాంగ మంత్రి రాజ్యాంగాతిక్రమణం చెయ్యలేదా ? ఏ పార్టీకి మెజారిటీ రాలేదు అని శ్రీ నందా అన్నారు. ఇదివరకు అల్పసంఖ్యాకవర్గాలు ప్రభుత్వాలు ఏర్పాటు చెయ్యలేదా ? అందువేటట "ఇదంతా అవకాశం వచ్చినప్పుడు చెప్పడం మంచిది"న్నారు సభాపతి.

ఆటుతర్వాత శ్రీ లిమాయే (ఎస్. ఎస్.పి.) సభను వదిలిపోయారు.

శ్రీ రంగా సూచించినట్లు, కేరళలో స్విస్ మాదిరి ప్రభుత్వం ఏర్పాటు చేయ వీలవుతుందా ? అని, శ్రీ మహిదా (స్వతంత్ర గుజరాత్) అడిగారు.

శ్రీ నందా : రాజ్యాంగ సూత్రాల ననుసరించితీరాలి.

శ్రీ పి. కె. వానుదేవన్‌నాయర్ (కమ్యూ): ప్రభుత్వం అతివాదులను జైలులోనే వుంచి యితర పక్షాలకు వారిని వదలరనే అనే అభిప్రాయాన్ని పొందేటట్లు చేశారు. ఇది ప్రారంభం నుంచి వస్తున్న వన్నాగం కాదా ?

శ్రీ నందా : ఇది సరియైన మాటకాదు. అతివాదులకు ఎస్. ఎస్. పి. మద్దతు దొరికింది.

శ్రీ కె. కె. వారియర్ : కేరళ కాంగ్రెస్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు ఎందుకు అవకాశం యివ్వలేదు ?

శ్రీ నందా : గవర్నర్ అన్నివిధాలా ప్రయత్నించి చూశారు. అతివాదులు ఏర్పాటు చేసే ప్రభుత్వం కేరళ కాంగ్రెస్‌నుంచిగాని, కాంగ్రెసునుంచి గాని, సహాయాన్ని పొందదు అన్నది స్పష్టమైంది.

"పద్మశ్రీ" వి. నాగయ్యకు సన్మానము

విజయవాడ, మార్చి 25 : శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ కార్యనిర్వాహక వర్గం, కమిటీ అధ్యక్షులు శ్రీ ఉసిరిక జగన్మోహనరావు అధ్యక్షతను అత్యవసరంగా సమావేశమై గ్రంథాలయ, మహారాజ పోషకులు, ప్రఖ్యాత రంగస్థల, సినీమారంగాల నటుడు శ్రీ వి. నాగయ్య, భారత ప్రభుత్వము వారిచే "పద్మశ్రీ" బిరుదును పొంది గౌరవింపబడిన సందర్భంలో 28 ఉదయం 10 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయ హాలులో వారిని సన్మానించేందుకు నిర్ణయించారు. ఆ సందర్భంలో సన్మాన సభకు అధ్యక్షతవహించే సినీ నిర్మాత, నటుడు అయిన శ్రీ యస్. వి. రంగారావు, సభ ప్రారంభకులు, ప్రముఖ నిర్మాత, దర్శకులు శ్రీ బి. యన్. రెడ్డి గార్లను గౌరవించి స్వాగత పత్రాలు సమర్పించేందుకు కూడా నిర్ణయించారు.

మంత్రులకు సభాపతి మందలింపు

(1 వ పేజీ తరువాయి)

లాల వాదంలో బలం ఉన్నదని నాకు నమ్మకం కలిగి నేను నా అభిప్రాయం మార్చుకోదలిస్తే నా రూలింగ్‌ను నేను సవరించుకొనడానికి అభ్యంతరం ఏమిటి?" అని సభాపతి అడిగారు.

శ్రీ భాట్టం ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ సభాపతి తమ అభిప్రాయాన్ని ఎప్పుడైనానే మార్చుకుని తమ రూలింగ్‌ను సవరించుకోవచ్చునని, అయితే ఒకసారి ఇచ్చిన రూలింగ్ సవరించబడే వరకూ అసలులో ఉంటుందని చెప్పారు. అందువల్ల సభాపతి నిన్న ఇచ్చిన రూలింగ్ దృష్ట్యా ఈ వేళ సభలో హక్కుల తీర్మానాన్ని తెచ్చే వీలు లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీతెన్నేటి విశ్వనాథం (ఎన్. జి.), శ్రీ భాట్టం వాదాన్ని వ్యతిరేకిస్తూ, సభాపతి నిన్న తాము ఇచ్చిన రూలింగ్‌లో పురపాలక సంఘాల మంత్రి పొరపాటు ప్రకటన చేయలేదని పేర్కొన్నట్లు తెల్పారు. మంత్రి బుద్ధిపూర్వకంగా పొరపాటు ప్రకటన చేసినప్పటికీ, సభవారి హక్కులకు భంగం కలిగినట్లు భావించరాదంటూ ఆ రూలింగ్ రెండవ భాగంలో కల సూచన అయితే గియితే సూచన మాత్రమేనని ఆయన అన్నారు.

సభాపతి: శ్రీ విశ్వనాథంగారు, మీ వాదంతో నేను ఏకీభవించను.

శ్రీ విశ్వనాథం: కృతజ్ఞుణ్ణి.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రత్యుత్తరమిస్తూ శ్రీ శ్రీరామమూర్తి వ్యక్తం చేసిన ధర్మ సందేహంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామనీ, సభాపతి నిన్న ఇచ్చిన తీర్పు దృష్ట్యా శ్రీ వావిలాల తీర్మానాన్ని హక్కుల తీర్మానం రూపంలో సభవారి ముందుకు తెచ్చేవీలులేదని అన్నారు.

అసలు విషయానికి సంబంధించినంత వరకూ శ్రీ వావిలాల పేర్కొన్న ప్రభుత్వ ఉత్తర్వు, మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరు పదవికి శాశ్వతంగా నియుక్తులయ్యేవారికి మాత్రమే వర్తిస్తుందనీ, తాత్కాలికంగా నియుక్తులయ్యే వారికి దానితో నిమిత్తం లేదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

ఏమైనప్పటికీ శ్రీ వావిలాలకు, తాము పరోక్షంగానైనా అజాకా కలిగించి ఉంటే అందుకు తాము చింతిస్తున్నామని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి వివరం వ్యక్తం చేసి ఉండటం దృష్ట్యా తాము తమ హక్కుల తీర్మానం విషయమై పట్టుదల చూపదలచలేదని శ్రీ వావిలాల అన్నారు.

రించితీరాలి.

శ్రీ పి. కె. వానుదేవన్‌నాయర్ (కమ్యూ): ప్రభుత్వం అతివాదులను జైలులోనే వుంచి యితర పక్షాలకు వారిని వదలరనే అనే అభిప్రాయాన్ని పొందేటట్లు చేశారు. ఇది ప్రారంభం నుంచి వస్తున్న వన్నాగం కాదా ?

శ్రీ నందా : ఇది సరియైన మాటకాదు. అతివాదులకు ఎస్. ఎస్. పి. మద్దతు దొరికింది.

శ్రీ కె. కె. వారియర్ : కేరళ కాంగ్రెస్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు ఎందుకు అవకాశం యివ్వలేదు ?

శ్రీ నందా : గవర్నర్ అన్నివిధాలా ప్రయత్నించి చూశారు. అతివాదులు ఏర్పాటు చేసే ప్రభుత్వం కేరళ కాంగ్రెస్‌నుంచిగాని, కాంగ్రెసునుంచి గాని, సహాయాన్ని పొందదు అన్నది స్పష్టమైంది.

పెరిగే జనాభాను ఆపకపోతే 1980 నాటికి క్షామం

సమితి ఆహారసంస్థ డైరెక్టర్ జనరల్ హెచ్చరిక

న్యూయార్క్, మార్చి 25 : దూరప్రాచ్య దేశాలలో ఇప్పటినుండే ఆహారోత్పత్తిని బహుళంగా పెంచేందుకు సత్వర చర్యలు గైకొనకపోతే 1980 నాటికి ప్రపంచంలో విపరీతంగా క్షామాలు ఏర్పడగలవని సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డా బి. ఆర్. సేన్ హెచ్చరించారు.

ఇక్కడ జరుగుతున్న జనాభా మండలి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచంలో పెరుగుతున్న జనాభా, ఆశించినంతగా ఆహారోత్పత్తి లేక పోవటం వల్ల తమ తీవ్ర ఆందోళన వ్యక్త పరిచారు.

"నేటి పరిస్థితులలో పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకొనటం ఎంతో అవసరం. దీనిని అతి ముఖ్యమైన ఒక సాంఘిక సమస్యగా పాటించాలి."

రాగల 25 , 30 సంవత్సరాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అతి క్లిష్టమైనవి. ప్రతి దేశమూ ఆహారోత్పత్తిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధించాలి." అని శ్రీసేన్ పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ నిపుణులను భారత దేశానికి పంపటం వల్ల ఆస్ట్రియా దేశం తమ వ్యతిరేకత తెలియ జేయగా స్వీడన్ భారత దేశానికి నిపుణులను పంపడానికి జంకుపరిచింది.

ఆస్ట్రియా ప్రతినిధి శ్రీ పాస్ట్ స్కిమడ్ ప్రసంగిస్తూ ఒక దేశంలో కుటుంబ నియంత్రానికై సమితి నిధులను ఖర్చు చేయటం తమ దేశం అంగీకరించ జాలదనీ, కుటుంబ నియంత్రణ అనేది ఆయా కుటుంబానికి సంబంధించిన సమస్య మటుకేనని అన్నారు.

స్వీడన్ ప్రతినిధి శ్రీమతి ఉల్లా లిండ్స్ స్టెరం ప్రసంగిస్తూ, భారత దేశానికి సమితి నిపుణులను సమితిపంపటం నియమావళిని అనుసరించి జరిగినదేనని అన్నారు. సమితికి అందుబాటులో ఉన్న శాస్త్ర విజ్ఞానం అవసరమయిన దేశాలకు పంచి పెట్టడంలో తప్పు లేదని ఆమె వాదించారు.

భారత సెన్సస్ కమిషనర్ శ్రీ అశోక్ మిత్రా ఈ సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొంటూ జనాభా పెరుగుదల ఆర్థికాభివృద్ధికి ఒక ప్రతిబంధకం వంటిదని అన్నారు.

నెదర్లాండ్సు ప్రతినిధి శ్రీ ఆంతోనీ వోల్డెన్ డొరాఫ్ ప్రసంగిస్తూ, తమ ప్రభుత్వం ప్రజలపై కుటుంబ నియంత్రణ అమలు చేయటాన్ని ఆమోదించ లేదని అన్నారు. ఏ కుటుంబానికి ఆ కుటుంబం పరిమితి నిశ్చయించుకొనే బాధ్యత కలిగి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ఉక్రేనియన్ ప్రతినిధి శ్రీ ఐవాన్ శాఖనో ప్రసంగిస్తూ ప్రపంచంలో ఆహారోత్పత్తి కంటే జనాభా పెరుగుదల ఎక్కువ కాగలదన్న మాల్థూసియన్ సిద్ధాంతాన్ని తమ ప్రభుత్వం తిరస్కరించిందని చెప్పారు. జనాభా సమస్య పరిష్కారానికి ఉక్రేనియన్ సోవియట్ ఉదంతాలు ఉదాహరణలని ఆయన అన్నారు. పారిశ్రామికాభివృద్ధి వలనను, ఉన్నత విద్యావకాశాలు అధికం చేయటం చేతనూ, స్త్రీలకు సాంఘిక బాధ్యతలు అధికం చేసి వారికి ఉద్యోగావకాశాలు అధికం చేయటం చేతనూ జనాభా పెరుగుదల తమ దేశం అరికడుతోందని ఆయన అన్నారు.

జనాభా పెరుగుదల వలన ఆర్థిక వ్యవస్థ ఏ రకంగా దెబ్బ తింటుందని సమితి సంఘం పంపిన ప్రశ్నావళికి 54 దేశాలు నుండి సమాధానాలు అందినవి. ఆ సమాధానాలపై నిన్నటి సమావేశంలో చర్చ జరిగింది.

"1980 నాటికి ప్రపంచ ఆహారోత్పత్తి 3 శాతం పెరగాలనీ, పశ్చిమ సంవత్సరంలో పెరుగుదల 3.7 శాతం ఉండాలని సమితి ఆహార సంస్థ ఒక లక్ష్యం నిర్ణయించింది. అయితే ఆ లక్ష్యాన్ని సాధించే సూచనలు ఇంతవరకు కనబడలేదు."

తెరిచిన పుస్తకం

"ఆత్మకథ" రాయనున్న ఆచార్య రంగా

గుంటూరు, మార్చి 25: ఆచార్య యన్. జి. రంగా తన ఆత్మకథను రాయనున్నారు. ఆ పుస్తకానికి "తెరిచిన పుస్తకం" అని పేరు పెట్టారు. ఆ పుస్తకం ఆంగ్లంలో వ్రాయబడుతుంది. ఆ పుస్తకం ఆంధ్ర, తమిళ, హిందీ భాషలలోకి అనువదించబడుతుంది. ఆ పుస్తకం ఆంధ్ర, తమిళ, హిందీ భాషలలో ప్రచురితమవుతుంది. ఆ పుస్తకం ఆంధ్ర, తమిళ, హిందీ భాషలలో ప్రచురితమవుతుంది.

అద్భుతమైన చంద్రమండలం ఉపరితలం ఫొటోలు

రేంజర్-9 రాకెట్ తీసినట్టు వెల్లడి : అమెరికా

రోదసీ పరిశోధనలో మరొక విజయం

న్యూయార్క్, మార్చి 25 :

అమెరికా కొత్తగా ప్రయోగించిన రేంజర్. 9 రాకెట్ తీసిన చంద్రమండలం ఉపరితలం ఫొటోలు నిన్న టెలివిజన్‌లో ప్రదర్శింప బడినవి. ఈ రేంజర్ రాకెట్ తీసిన ఫొటోలు అత్యద్భుతంగావున్నవి. ముప్పైన్నడూ చూడని కొత్త విషయాలూ ఈ ఫోటోలద్వారా వెల్లడయినవి.

రష్యన్లు చంద్రమండలం వెనుకభాగం ఫొటోలు తీసినప్పటికీ, ఇటువంటిది మున్నెన్నడూ సాధించబడ లేదని అమెరికన్ రోదసీ విజ్ఞాన శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

నిన్నటి ప్రదర్శన రోదసీ విజ్ఞానంలో అమెరికా ఆధిక్యతను, లక్ష్య సాధనలో వారి ప్రతిభను వ్యక్తం చేస్తుందని ఈ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

అమెరికన్ రాకెట్ గంటకు ఆరువేల మైళ్ల వేగంతో చంద్రమండలంవైపు పయనిస్తుండగా, రెండు టెలివిజన్ కెమరాలు చంద్రుని, చంద్రమండలంలోని "ఆల్ఫాన్యో" అగ్నిశిఖరం ఫొటోలను సుమారు 60 మైళ్ల దూరంలో నాలుగువేల అడుగులమేరకు ఫొటోలు తీసినవి.

245 వేల మైళ్ల దూరంలో తీసిన ఈ ఫొటోలు గ్రహాలలో టెలివిజన్‌పెట్టి మీద ప్రదర్శింపబడడానికి నాలుగుసెకండ్ల సేపు మాత్రమే పట్టింది.

చంద్రుని కేంద్రస్థానానికి దక్షిణంగా వున్న "ఆల్ఫాన్యో" అగ్నిశిఖరం ఫొటోలు 30 మైళ్ల పొడవు, 20 మైళ్ల వెడల్పుగల మానవుడు దిగడానికి అనుకూలమైన ప్రదేశానికి సంబంధించిన ముఖ్య విషయాలను వెల్లడించినవి.

ఆల్ఫాన్యో అగ్నిశిఖరంలో ఇంతవరకు కనిపించని చిన్న చిన్న బిలాలు. ఇప్పుడు ఈ ఫొటోలద్వారా స్పష్టంగా కానవచ్చినవి.

ఈ ఫొటోలు రాకెట్ నుంచి కాలిఫోర్నియాలోని పసాడెనా ఎడారిలోగల పరిశోధనా కేంద్రానికి ప్రసారం చేయబడినవి.

అక్కడ నుంచి వాటిని కాలిఫోర్నియాలోని టెక్నాలజీ సంస్థకు పంపగా అక్కడ నుంచి వాటిని ఫొటోల రూపంలోకి మార్చి టెలివిజన్ సర్క్యూట్లలోకి పంపారు.

రేంజర్—9 రాకెట్ గత ఆదివారంనాడు కేప్‌కెనెడి కేంద్రం నుంచి ప్రయోగింపబడినది.

ఆల్ఫాన్యో శిఖరానికి 400 మైళ్ల దూరంలో పయనిస్తున్న ఈ రాకెట్ గమనాన్ని మొన్న మార్పు చేయడానికి ఏర్పాట్లు చేశారు.

రేంజర్ గమనంయొక్క వేగాన్ని గంటకు 40.6 మైళ్లకు హెచ్చించడంద్వారా దీని గమనాన్ని మార్చారు.

ఈ కార్యక్రమం అంతా మొదటి నుంచి విజయవంతమైనట్టు పేర్కొనబడింది.

చంద్రమండలం పరిశోధనకు అమెరికా పంపిన మొదటి మూడు రాకెట్లు విఫలమయినవి కాని చివరి మూడు మంచి ఫొటోలు పంపినవి.

తరువాత దశ సర్వేయర్లు. ఈ రోదసీ నౌకలు చంద్రమండలంలో దిగి, అక్కడ గమనించిన విషయాలను భూమికి అందజేస్తాయి.

1970 నాటికి మానవుడు చంద్రమండలంలో అడుగు పెట్టేటట్టు చేయడానికే ఈ ప్రయోగాలన్నీ జరుగుతున్నాయి.

జాన్సన్ ప్రకటన

చంద్రమండలాన్ని విజయవంతంగా ఫొటోలు తీసిన అమెరికా రోదసీనౌక రేంజర్ 9 సాధించిన విజయం చంద్రమండల యానానికి మానవుడు చేసే కృషిలో ముఖ్యమైనదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న ప్రకటించారు.

రేంజర్—9 సాంకేతిక విజయానికి తోడ్పడిన శాస్త్రజ్ఞులు, రాకెట్ నిర్మాతలు ముప్పుగు వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.

రేంజర్—9 లోని కెమెరాలు తీసిన ఫొటోలను నిన్న ఉదయం టెలివిజన్‌ద్వారా జాన్సన్ సందర్శించారు.

—:o:—

అమృతసర్, మార్చి 24: కనిష్ట చేతనాల చట్టం అమలుకు నిరసనగా అమృత్‌సర్‌లో ఉన్న దాదాపు 1500 పవర్ మగ్గాల ఫ్యాక్టరీలు పని నిలుపు చేశాయి.

ఈ ఫ్యాక్టరీలలో దాదాపు 25000 మంది కార్మికులు పని చేస్తున్నారు.

కొత్త జీతాల పద్ధతిపై మగ్గాలను నడపటం లాభసాటి కాదని ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి ఒకరన్నారు.

50 గుండ్ల మడతి పిస్తోల్

లైసెన్స్ అక్కరలేదు. అమెరికన్‌మాడల్ దొంగలు, జన్యమృగాలనుండి రక్షించుకోండి, పిక్‌నిక్, యాత్రప్రయాణాలు చాలాప్రయోగ

వైనది. 50 గుండ్లతోఆటోమాటిక్ యిస్తాయి గలది. బరువు లేదు. దీని విలువిట్లు గొప్ప నిస్సు: పంట ప్రమాదం నుండి మిమ్ము తప్పిస్తుంది. 50 గుండ్లతో వెల నెం. 33 రు. 13-50జర్మన్‌మాడల్ నెం99 రు15-15. పి. పి. పి. ఛార్జీలు రు 2-50. లోటుకేసు. రు 3-50 అదనగుండ్లు వంద రు 5/-

Add: Indus Co., (AP 13)
Beat No. 13, Aligarh.

ANY-TIME -PLACE -WHERE

IT IS DOCTOR PEN & BALL PEN

Known for SMOOTH WRITING

MOTIRAM HARKRISHINLAL
223-CUTLERY BAZAR, BOMBAY-3
GRAMS: TWINPEN PHONE: 323551

స్టాకిస్టు: ప్యూపుల్స్ ఎంపోరియం, టంకశాల వీధి, మద్రాసు * వాసన్ (బజర్సు,సికింద్రాబాదు మద్రాసు, ఎం. సి. వాచ్ కో., సేలం * వ్యాస్ &కో., ఊటీ * ఎ.బి.బి. & సన్స్, పాల్లాచి.

1965, జింఖానా రేసులు

గిండీ, రేస్ కోర్సులో

ఆదివారము	...	28—3—1965
శుక్రవారము	...	2—4—1965
ఆదివారము	...	4—4—1965
బుధవారము	...	7—4—1965
ఆదివారము	...	11—4—1965
మంగళవారము	...	13—4—1965

అడ్మిషన్ రేట్లు (టాక్సు మరియు సర్‌చార్జితో సహా)

I ఎన్‌క్లోజర్ ... పురుషుడు ... రు. 5/- స్త్రీ ... రు. 3/-

II ఎన్‌క్లోజర్ ... అందరు వ్యక్తులకు ... ఒకరికి రు. రు. 3/-


మీరు
ఎంతో
దర్జాగా
కనపడుటకు
గోద్రెజ్
షేవింగ్ స్టిక్ లేక
షేవింగ్ క్రీంను వాడాలి
* అది ఎంతో పొదుపు చేకూర్చుతుంది. చాలా కాలము వస్తుంది. ఎక్కువ సేపు నిస్తుంది.
*

నర్సాపూర్ తాలూకాలో బాబ్సా పరికి నీటి కొరత

అదనపు ప్రాంతాల సాగుపై ఇబ్బంది

నర్సాపురం, మార్చి 24 : నర్సాపురం తాలూకాలో కోస్తా ప్రాంతంలో చాలా బ్లాకులలో రెండవ పంటకు నీళ్లు లేని క్లిష్టపరిస్థితి ఏర్పడింది. పంట తెగుళ్ల నివారణకు, ఎరువులకు రైతులు బాగా ఖర్చుపెట్టి వున్నారు. ఈ క్లిష్ట పరిస్థితిని తొలగించి కావలసినంత నీటిని, తక్షణమే సరఫరా చేయమని అధికారులవద్దకు రైతులవద్దనుంచి రాయబారాలు వెళ్లాయి.

ఈ సంవత్సరం గోదావరి డెల్టాలో రెండవ పంటకు 2.4 లక్షల ఎకరాలు వున్నాయని; కిందటేడాదికన్నా ఈ సంవత్సరం ఇది 20 శాతం ఎక్కువని తెలుస్తోంది.

గత సంవత్సరం ధవళేశ్వరం ఆనకట్టలో నీటిమట్టం 1.2 అడుగులు వుండగా, ఈ సంవత్సరం 1.1 అడుగులే వుందని, ఈ మట్టం ఇంకా పడిపోతున్నదని తెలుస్తోంది.

ఈ రెండవ పంటకు సాగుజరిపే భూములలో 20 వేల ఎకరాల మేరకు అనుమతి లేకుండా వ్యవసాయం జరుగుతోంది. ఈ భరవైన వేల ఎకరాలలో ఒక్క నరసాపురం తాలూకాలోనే 7 వేల ఎకరాలు వున్నాయి. అధికారులు ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ తగినంత నీరు సరఫరా కావడంలేదు. నరసాపురం తాలూకాకు అదనంగా నీటిసరఫరా జరుగుతూనే ఈ క్లిష్టపరిస్థితి తప్పితుంది. అనుమతి లేకుండా వ్యవసాయం చేయడంవలన, రెండవపంట క్రింద పాగయ్యే భూములు ఎక్కువ కావడంవల్ల ఈ క్లిష్ట పరిస్థితి ఏర్పడింది. (స్వ. వి.)

—:o:—

విశాఖపట్టణంలో ఇండ్ల పన్నులు

భారతీయ జనసంఘం విమర్శ

విశాఖపట్టణం, మార్చి 23: విశాఖపట్టణంలో అధికంగా విధించిన ఇండ్ల పన్నులను గురించి విశాఖ పట్టణం జిల్లా భారతీయ జనసంఘం వారు తమ విచారాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానించారు. దానిని గురించి ప్రజలలో పెరిగిన అసంతృప్తిని పురపాలక సంఘానికి తెలియజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కొత్తగా ఏర్పడిన పట్టణ ఉప సంఘాన్ని కోరారు.

జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ లీలారాం మిత్రాని అధ్యక్షత వహించారు. జనసంఘం కార్మిక సభ మే 16 న మాదుగులలో జరపాలని ఈ సమావేశంలో నిశ్చయించారు. జిల్లా కార్య దర్శి శ్రీ వి. శ్రీహరిరావు అభివందనాలతో సమావేశం ముగిసింది.

గ్రంథాలయాలకు పుస్తకాల సప్లయి

ప్రభుత్వంద్వారా జరిపే యోచన

మంత్రి శ్రీ నరసింహారావు వెల్లడి

సిద్దిపేట, మార్చి 23 : "మైసూరు రాష్ట్రంలో ప్రభుత్వమే గ్రంథాలు కొని గ్రంథాలయాలకు పంపే పద్ధతి ఒకటుంది. అది మన రాష్ట్రంలో కూడా ఏర్పాటుచేసే అలోచన ఒకటి వుంది" అని న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు సిద్దిపేట సాహితీ వికాసమండలి ఛత్రపతి వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ చెప్పారు. మండలి ప్రచురించిన "కవితరంగం" అనే కథానికా సంకలనాన్ని మంత్రి ఆవిష్కరించారు.

స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నందివాడ కృష్ణమూర్తి గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ ప్రార్థన చేశారు. కార్యదర్శి శ్రీ పారిపురం వెంకటరామయ్య నివేదిక సమర్పించారు. ఉపాధ్యక్షులు శ్రీ డి. నరసింహాచార్యులు పెద్దల సందేశాలు చదివారు. మండలి అధ్యక్షులు శ్రీ వేముగంటి నరసింహాచార్యులు పెద్దలకు స్వాగతం చెప్పారు. సంకలనంలోని కథారచయితలు శ్రీయుతులు వరిగొండ రామచంద్రరావు, ఉమాపతి పద్మనాభశాస్త్రి, డి. నరసింహాచార్యులు, గొల్లపల్లి పట్టాభిరామశర్మగార్లకు సన్మానం జరిగింది.

మంత్రి శ్రీ నరసింహారావుగారు ప్రసంగిస్తూ వికాసమండలి వంటి సంస్థలు,సాహిత్య సంస్థలు అభివృద్ధి చెందడం చాలా అవసరమని అన్నారు. భావనాశక్తిగల రచయితలను ప్రజలు గౌరవించడం అవసరమని, తెలంగాణ నుంచి తెలుగులోకి రావలసిన రచయితలు ఇంకా పెక్కుమంది కలరన్నారు. సాహిత్య మండలుల ద్వారా గ్రంథాలు విరివిగా ప్రచురణ కావాలన్నారు. మండలి కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు.

ఈ సందర్భంలోనే కవితా సమ్మేళనం జరిగింది. తెలుగు పండితులు శ్రీ బొల్లేపల్లి వెంకటాచార్యులు అధ్యక్షతవహించారు. శ్రీ డేవిడ్ ఇజ్రాయిల్ చక్కని వ్యాఖ్యానం చేశారు. శ్రీయుతులు పి. వి. రంగారావు, పరాశరం గోపాలకృష్ణమూర్తి, వేముగంటి నరసింహాచార్యులు, డి. నరసింహాచార్యులు, అష్టావధాని లక్ష్మీనరసింహశర్మ, పారిపురం వెంకటరామయ్య, వెల్దుర్తి మాణిక్యారావు, నరసింహారామశర్మ, కె. రాజయ్య, గొల్లపల్లి పట్టాభిరామశర్మ, సాలగ్రామ, జి. సత్యయ్యగార్లు కావ్యగానం చేశారు. మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. బ్రహ్మయ్యగారి అభివందనాలతో సభ ముగిసింది. స్థానిక హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు.



హైదరాబాదు సమీపాన రాజేంద్రనగరువద్ద ఈ నెల 20 న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవ సందర్భంలో ప్రధాని శ్రీ శాస్త్రి ఆ ప్రారంభోత్సవ చిహ్నంగా ఒక ఫలకాన్ని ఆవిష్కరిస్తున్నప్పటి దృశ్యం. వారివెనుక విశ్వవిద్యాలయ నిర్వహణ మండలి అధ్యక్షులు శ్రీ కె. ఓబులరెడ్డి వున్నారు

నెల్లూరు జిల్లాలో మూడు ఎయిడెడ్ కళాశాలల స్థాపన

ప్రతిపాదనలు ప్రభుత్వపరిశీలనలో వున్నట్లు

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : 1965—66 విద్యా సంవత్సరంలో నెల్లూరు జిల్లాలోని గూడూరు, విడవలూరు, వాకాడులలో ఎయిడెడ్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, నెల్లూరు జిల్లాలోని కందుకూరులో ఎయిడెడ్ కళాశాలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం లేదని అన్నారు.

శ్రీ ఎస్. వేమయ్య ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, నెల్లూరు వి. ఎస్. సంస్కృత పాఠశాలలో 1963—64 సంవత్సరంలో 55 మంది బాలికలతో సహా 155 మంది విద్యార్థులు చదివారని, 1964—65 లో 61 మంది బాలికలతో సహా 186 మంది విద్యాభ్యాసం చేశారని తెలిపారు. ఆ పాఠశాలలో అయిదుగురు అధ్యాపకులు ఉన్నారని కూడా ఆయన చెప్పారు.

శ్రీ రాజగోపాలనాయుడు, శ్రీ ఎం. లక్ష్మణస్వామి అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ సమాధానమిస్తూ, బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ల వంటి నాన్—క్లినికల్ సిబ్బందిని కూడా ప్రయివేట్‌గా వైద్య వృత్తిని అవలంబించకుండ నిషేధించడం జరిగినదని చెప్పారు.

న్యాయ శాస్త్రానికి సంబంధించిన వైద్య విద్య ప్రొఫెసర్లు, నెలకు 200 రూపాయలు భత్యాన్ని పొందుతున్న వారు, నెలకు నూరు రూపాయల చొప్పున భత్యాన్ని పొందుతున్న ఫారన్సిక్ లెక్చరర్లు మినహా నాన్—క్లినికల్ విద్యారంగంలోని ప్రొఫెసర్లు ప్రస్తుతం భత్యాన్ని పొందడంలేదని ఆయన అన్నారు.

నాన్, క్లినికల్ విభాగాలలోని ప్రొఫెసర్లుకు రూ 700—1100 స్కేలును యివ్వడం జరిగినదని, ఇది క్లినికల్ విభాగాలలోని ప్రొఫెసర్ల స్కేలు (రూ 600—1000) కంటే ఎక్కువని, ప్రయివేట్ ప్రాక్టీసుకు అనుమతించని క్లినికల్ సిబ్బందికి ఇస్తున్న నెలసరి నూరు రూపాయల భత్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ స్కేలును ఇస్తున్నామని ఆయన చెప్పారు.

అయినప్పటికీ ప్రయివేట్ ప్రాక్టీసుకు అనుమతి లేని నాన్—క్లినికల్ సిబ్బందికి కూడా తగిన విధంగా సష్ట పరిహారాన్ని చెల్లించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

శ్రీ ఎన్. గణేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, కాకినాడ జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం 600 పడకలు ఉన్నాయని, నర్సుల పంచవర్ష ప్రణాళికలో వీటిసంఖ్యను 900 లకు పెంచాలని సంకల్పించామని, 1964—65లో గాని, 1965—66లో గాని ఎలాంటి పెంపుదల ఉండబోదని చెప్పారు.

శ్రీ శ్యామసుందరరావు ప్రశ్నకు మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఆలపాటి జవాబిస్తూ, శివానంద ఛారి వంటి సంస్కృత కావ్యాలను తెలుగులోనికి అనువదించి, కవిగా, వచన రచయితగా, నాటక కర్తగా తెలుగు భాషకు నిరుపమానమైన సేవ చేసిన శ్రీ వెంకట సుబ్బయ్యకు ప్రభుత్వామోదానికి లోబడి సాలుకు రూ 1116 ను గౌరవ భత్యంగా ఇవ్వాలని నర్సాపురం మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించినదని తెలియజేశారు.

చిలుకలూరిపేట, ధర్మవరం, పామ్పూరు, కదిరి, మార్కాపురం, నిడదవోలు, కొవ్వూరు పంచాయతీలను 1964—65లో మునిసిపాలిటీలుగా చేశామని, అయితే వాటికి ఎన్నికలు జరగలేదని ఆయన, శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రభృతులకు చెప్పారు.

సమగ్ర జిల్లా మునిసిపాలిటీల చట్టాన్ని అమలు జరిపి, దాని క్రింద నిబంధనలను జారీచేసిన తర్వాత వీలయినంత త్వరలో తెలంగాణాలోని మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగగలవని ఆయన అన్నారు.

గిరిజన సంక్షేమ పథకాలు

శ్రీ జి. రామారావు అడిగిన ప్రశ్నకు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి సమాధానమిస్తూ, షెడ్యూల్డు జాతు (గిరిజనులు)లకు సంబంధించిన పథకాలను చేటీని జిల్లా పరిషత్‌లకు బదలాయించలేదని తెలిపారు.

అయితే హరిజనులకు సంబంధించిన సంక్షేమ పథకాలను మాత్రం జిల్లా పరిషత్‌లకు, పంచాయతీ సమితులకు బదలాయించడం జరిగినదని ఆమె చెప్పారు.

హరిజనుల ఇళ్ల స్థలాలను నిర్ణయించే బాధ్యత ఆయా పంచాయతీ సమితులపై ఉన్నదని, జిల్లా పరిషత్తులు నిధులను కేటాయిస్తాయని, ఆయా ప్రాంతాల ఆర్. డి. వోలను భూమిని స్వాధీనం చేసుకునే అధికారులుగా నియమించామని ఆమె అన్నారు. షెడ్యూల్డు జాతులకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించిన పథకమేది ప్రస్తుతం లేదని ఆమె చెప్పారు.

సబ్సిడీ వసతి గృహాల బోర్డింగ్ గ్రాంటులను, ప్రభుత్వ వసతి గృహాలలో భోజనపు రేట్లను నెలకు తలకు 15 రూపాయల నుంచి 17 రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసినదని, 1960 జనవరి ఒకటవ తేదీ నుంచి ఈ ఉత్తరువు అమలులోనికి వస్తుందని, రేట్లను రూ 20 వరకు పెంచే సమస్యను ప్రభుత్వంపరిశీలిస్తున్నదని ఆమె వివరించారు.

నెల్లూరుజిల్లా గ్రామాల్లో విచిత్ర వ్యాధి వ్యాప్తి

మందులు దొరకని స్థితి: ఫ్లోరిన్ కలిసిన నీరు త్రాగిన ఫలితం

(స్వకీయ విలేకరి) నెల్లూరు, మార్చి 24:

జిల్లాలోని కొన్ని తాలూకాలలో గ్రామస్థులు ఒక విచిత్రమైన వ్యాధికి గురి అవుతున్నారు. దీనికి చికిత్స చేయడానికి మందులు కూడా లేవని గుంటూరు ఆస్పత్రిలో రోగులను చేర్చిన పిదప విచారించగా తెలిసింది.

త్రాగు నీటిలో ఫ్లోరిన్ కలిసి వుండుట ఈ వ్యాధి సోకింది. 30 ఏండ్లు దాటి వారికి ఇది వస్తున్నది. ఈ నీరు త్రాగిన వారు బహుకొద్దిగానే ఆహారం భుజించగలుగుతున్నారు. చేతికర్రలు లేకుండా నడువలేకపోతున్నారు. మంకొందరు దేకుతున్నారు. కొందరు పంచాయతీ అధ్యక్షులకు కూడా ఈ వ్యాధి సోకింది.

తాళ్లూరు బ్లాక్‌లోని వెంకటాచలంపల్లె, చలివెంకల, పెదవులగల్లు, వేములు, చింతలపూడి, కిల్లంపల్లె, బసవాపురం, బృందావనం, పుల్లిపాడు, సడింపల్లివారి ఖండిక గ్రామాలలో ఈ వ్యాధి వున్నట్లు తాళ్లూరు బ్లాక్ అధ్యక్షులు శ్రీ ఎం. చెంచయ్య తెలియజేశారు.

పొదిలి బ్లాక్‌లోని 15 గ్రామాలలో ఈ ఫ్లోరిన్ నీటిలో 1.5 పరిమితి దాటివున్నట్లు కనుగొన్నారు. ఈ గ్రామాలలో ప్రజలలో సగంమందికి పైగానే ఫ్లోరోస్ అనే ఈ వ్యాధికి లోనైనట్లు తెలియవచ్చింది. నడుములు వంగివుండడం, మెడనరం పట్టటం, పళ్లు అసహ్యంగా తయారవడం, 35 ఏండ్ల లోపువారు ముసలివారుగా కనుపించడం మొదలయినవి ఈ వ్యాధి లక్షణాలని తేలింది.

పొదిలి పంచాయతీ సమితి భవనం సమీపాన గల బావిలోని నీటిలో ఈ ఫ్లోరిన్ కలిసి వున్నది. పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలలో ఈ ఫ్లోరిన్ తక్కువగానే వున్నట్లు భావిస్తున్నారు.

మనుషులకే గాక కొన్నిచోట్ల పశువులకు గూడా ఈ వ్యాధి తగులుతున్నది. అందువల్ల ఆ పశువులను ఇతర గ్రామాలకు—ఫ్లోరిన్ కలవని నీరుగల చోట్లకు తీసుకు వెడుతున్నారు. అక్కడ అవి క్రమంగా కోలుకుంటున్నాయి. కాని మనుష్యులవగాత్రం కోలుకోవడంలేదు. నీటిని వడగట్టి కాచిత్రాగినా ప్రయోజనం కనుపించడంలేదు.

ఈ వ్యాధి సోకిన గ్రామాలలో పత్రికా ప్రతినిధులు పర్యటించారు. రోగులను స్వయంగా చూశారు. సమాచార పౌర సంబంధాల డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు ఈ పర్యటన ఏర్పాటు చేయించారు

20 ఏళ్ళనుంచి నిర్మాణంలో వున్న 30 మైళ్ళ రహదారి

హైదరాబాదు, మార్చి 24 : మహబూబ్ నగర్ జిల్లాలో 30 మైళ్ళ పొడవుగల ఒక రహదారి నిర్మాణం గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రంగదాసు నేడీ విషయాన్ని రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. రహదారి నిర్మాణాన్ని సత్వరమే ముగించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వర్తకులపట్ల ప్రభుత్వ వైఖరి

గుంటూరు వ్యాపారుల సభలో విమర్శలు

గుంటూరు, మార్చి 23: ప్రభుత్వం ప్రస్తుతం అనుసరించే వర్తక వాణిజ్య విధానాలు అభ్యుదయకరంగా ఉండకపోగా, బాధాకరంగాను వ్యాపారాభివృద్ధికి నిరోధంగా ఉంటున్నవని, ఇందుకు అనువైన శాసనాలు లేకపోగా అవుతున్నవని నరసారావుపేట మాజీమునిసిపల్ చైర్మన్ శ్రీ కొత్తూరు వెంకటేశ్వర్లు గారు గుంటూరు పట్టణ ఫ్యాన్సీ —స్టేషనరీ వర్తకుల సంఘ నాల్గవ వార్షికోత్సవ సభలను ప్రారంభిస్తూ విమర్శించారు. వాణిజ్యాభివృద్ధికి ప్రభుత్వం తగిన చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక కన్యకాపరమేశ్వరీ ధర్మసత్ర భవనంలో జరిగిన ఈ సభకు బరోడా బ్యాంకి స్థానిక మేనేజరు శ్రీ బి. కె. వరదరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. పానుమంతరావు, హరిఆదిశేషారావు, పచ్చపులుసు సుబ్రహ్మణ్యం, డి. మోహనరావు, పచ్చపులుసు రామలింగం ప్రభృతులుకూడా వాణిజ్యాభివృద్ధికి అవరోధంగా ఉన్న శాసనాలను విమర్శించారు. సంఘాన్ని బలపరుచుకోవలసిన అవసరాన్ని వివరించారు. పెద్దల సందేశాలను శ్రీ మట్టుపల్లి నాగేశ్వరరావు చదివి వినిపించారు. శ్రీ కాళంగి మహేశ్వరరావు వందన సమర్పణ చేశారు. నూతన సంవత్సరానికి కార్యవర్గంగా శ్రీయుతులు పి. రంగనాయకులు(అధ్యక్షులు) బి. హనుమంతరావు (ఉపాధ్యక్షులు) కె. వి. రత్నం (కార్యదర్శి)కె.మహేశ్వరరావు(సహాయకార్యదర్శి) డి. మోహనరావు (కోశాధికారి) ఎన్నికైనారు.

కవిరాజు - ఒక ఉద్యమ చిహ్నం

గుడివాడ సభలో శ్రీ గోపాలరెడి వివరణ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మార్చి 24: "కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరిగారని శ్రీ ఆర్. వెంకటరత్నం నాయుడు కందుకూరి వీరేశలింగంగార్ల కోవకు చేర్చవచ్చు. అనాదిగావస్తున్న మూఢ విశ్వాసాలకు ఎదురీది, సాహిత్యం ద్వారా అందుకు ప్రచారం చేశారువీరు. ఈ ఉద్యమానికి కవిరాజు ఒక చిహ్నం" అని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడిచ్చట కవిరాజు విజయ వార్షికోత్సవసభ కు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

మొన్న సాయంత్రం స్థానిక ఏ. జి. మునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఈసభ జరిగింది. సభాప్రారంభంలో శ్రీయుతులు జి. ఉమామహేశ్వరరావు, కాకాని నరసింహారావు, యం. సుబ్రహ్మణ్య శాస్త్రి, జి. వి. నరసింహారావు, పట్టాభిరామరెడ్డిగార్లు కవిరాజును స్మరిస్తూ పద్యములు చదివారు. కార్యదర్శి శ్రీ నూరవనేని శోభనరావు తమ కార్యదర్శి నివేదికలో కవిరాజ రచనలు ముద్రించి వ్యాప్తిలోకి తీసికొనవచ్చుట, గుడివాడలో కార్యాలయం ఏర్పాటు చేయుట మొదలగు ఆశయములను వివరించారు. తరువాత శ్రీ క్రొత్తపల్లి సత్యనారాయణ చౌదరి తాను రచించిన కవిరాజు జీవిత చరిత్రలో కొన్ని ముఖ్య ఘట్టాములను పఠించారు. శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, కవిరాజు బోధనలు కొందరు ఆచరణలో పెట్టగలిగిన ధైర్యం లేకపోయినా మౌనంగానైనా ఆమోదిస్తున్నారని, కాలానుగుణంగా మారుతున్నారని వీరి బోధనలకు స్థానం లభించగలదని అన్నారు. శ్రీ గోవరాజసాంబశివరావు అంత్యాభివందనములతో సభ ముగిసింది.

—:o:—

విశాఖ రేవు గిడంగి కళాసీల సమ్మె

విశాఖపట్టణం, మార్చి 23 : విశాఖరేవు గిడ్డంగి కళాసీల సమ్మె ఇంకా సాగుతూనే వుంది. ఈనెల 8 నుండి జరుగుతున్న ఈ సమ్మెవలన ఇక్కడ నుంచి ఐరోపా దేశాలకు జరిగే ఎగుమతులకు అవరోధం కలిగింది. ఐ. ఎన్. టి. యు. సి.కి అనుబంధంగావున్న ఈ కళాసీలు బోనస్ కమిషన్ సిఫారసుల ప్రకారం బోనసు కోరుతూవచ్చారు. ఆతర్వాత ఇప్పటికంటే నూటికి 25 వంతులు అదనపు కూలిరేటు కోరారు. 15 వంతులు పెంచడానికి యజమానులు అంగీకరించారు. ఒక దశలో రాజీ కుదిరిందనుకున్నారు కాని, చివరి దశలో అది కూడా విఫలమైంది. (స్వ. వి.)

ఏ పెన్ ఐనా బాగా వ్రాస్తుంది
పైలట్ సిరాతో
ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కాశరీక్ సెంటర్, ఆర్మీనియన్ స్ట్రీటు మద్రాసు-1





రామ్మోహన్
బాబూ మూవీస్
19 1st మెయిన్ రోడ్
సి.ఐ.టి. కాలనీ
మద్రాసు 4

సోదర సోదరీ మణులకు ఉగాది శుభాకాంక్షలు
పెద్దలకు నమస్కారాలు
నా పేరు రామ్మోహన్. విమానసంస్థలో టెక్నీషియన్‌గా పనిచేసేవాణ్ణి
మనిషి అందంగా ఉంటే సినిమాస్టారయిపోవచ్చని మేము అందరం అనుకునేవాళ్లం. కాని 'తేనెమనసులు' చిత్రంలో నాకు అవకాశం వచ్చాక మూడుమాసాలబాటు నేనూ నా తోటివారూ పొందిన శిక్షణ అంతాఇంతాకాదు
విలాసంగా షోకుగా పొగరుగా కూర్చోడం, తేవడం వడువడం, నవ్వడం అలవాటు అనుకునే నాకు నిజమైన విలాసం, షోకు, అందులో తూకం, 'బిట్టిబాబు' పాత్ర నిర్వహణలో తెల్పారు. ఇలా ప్రతిబిన్న విషయం సరికొత్తగా నేర్చుకున్నాను. శాయశక్తులా కృషిచేశాను. నా కృషి ఫలితం ఎలా వుందో మీరే చెప్పాలి. అమూల్యమైన మీ అభిప్రాయాలే భవిష్యత్తులో నాకు దారిచూపించే వెలుగు దీపాలు...
సహృదయ విధేయుడు
రామ్మోహన్
26.3.65

ముక్కోటి ఆంధ్రులను మురిపిస్తున్న 3 వ వారం.
ఉత్తమ సాంఘిక చిత్రం...

శ్రీరాజరాజేశ్వరి ఫిలింకంపెనివారి
చదువుకొన్నభార్య
జీవిత సమస్యలను గృహిణి తన చదువు సంస్కారాలతోను ఓర్పుతోను, నేర్పుగా ఎలాపరిష్కరించి ఇంటిని స్వర్గంగా మార్చగలదో ఈచిత్రం చక్కగా నిరూపించింది.
దర్శకత్వం. కే.బి. నాగభూషణం. నాట్యశ్రీ నిడుదవోలు
వెండితెర నవల స్రష్టలకు : శ్రీ వెంకట సాయి పబ్లికేషన్స్, మద్రాసు-17. రచన: గోపీచంద్. పెరుమాళ్లు.

సమితుల ద్వారా ఆరోగ్య కేంద్రాల నిర్వహణ

కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యులసంఘం వివరణ

విజయవాడ, మార్చి 23: పంచాయతీ సమితులు ప్రభుత్వ ఉత్తరువులను అమలు జరపడంలో ఆలస్యం చేస్తున్నందున, ఉత్తరువుల అమలులో ఒక సమితికి మరొక సమితికి ఏ విధమైన సంబంధం లేనందున వైద్యులు అనుభవిస్తున్న ఇబ్బందుల దృష్ట్యా ఆయుర్వేద డిస్పెన్సరీలను, దేశీయ వైద్య ప్రత్యేకాధికారి అధీనంక్రింద, అలోపతి డిస్పెన్సరీలను జిల్లా వైద్య శాఖాధికారి అధీనం కింద ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణా జిల్లా గ్రామీణ మెడికల్ ప్రాక్టీషనర్ల సభవారు ఒక తీర్మానం చేశారు.

స్థానిక మెడికల్ అసోసియేషన్ హాలులో డాక్టర్ వై. శారదెడ్డి అధ్యక్షతను వారు సమావేశమై నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వైద్యులకు నెలకు 200 రూ సబ్సిడీ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. వేతనాల సంఘం ఆదేశాలు సారం 1961 నవంబరు ఒకటినుంచి చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘానికి అధ్యక్షులుగా డాక్టర్ ఎన్. జనార్దన శర్మ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి. వెంకటాచార్యులు, కార్యదర్శిగా డాక్టర్ జంధ్యాల భాస్కరశాస్త్రి, ఉప కార్యదర్శిగా డాక్టర్ కె. సీతారామస్వామిగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వరంగల్ మున్నగుచోట్ల నిల్వలు ప్రకటించని ఫలితం

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్ పట్టణాలలోని రైస్‌మిల్లులపైనా, వివిధ వర్తకుల దుకాణాలపైనా ప్రత్యేక నిరపరిశోధనశాఖ అధికారులు ఈనెల 20 న దాడిచేసి, ప్రకటించని ధాన్యాన్ని, బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ రాఘవరెడ్డి అధ్యక్షతన వరంగల్‌లోని మూడు రైస్‌మిల్లులపై దాడి జరిపి 365 క్వింటాల్స్ బియ్యాన్ని, 887 క్వింటాల్స్ ధాన్యాన్ని పట్టుకున్నారు.

డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ శాంతకుమార్ నాయకత్వంలో కామారెడ్డిలోని రైస్‌మిల్లులపై జరిగిన దాడిలో 127 క్వింటాల్స్ బియ్యం, 54 క్వింటాల్స్ ధాన్యం స్వాధీనం చేసుకున్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone; Vijayawada: 272 & 2660.